TIMES OF VARTHA (14-08-24)M_times of varha main (13-2).qxd 8/14/2024 6:29 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 14 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 20 | పేజీలు 09 | వెల : 6/-

# రీడిజైన్లతో తడిసి మోపెడు

## కేసీఆర్ కమీషన్ల కోసం కక్కుర్తిపడ్డారు : మంత్రులు ఉత్తమ్, పొంగులేటి విమర్శ

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను రీడిజైన్ల పేరుతో పేర్లు మార్చి ఖర్చును నాలుగింతలు పెంచారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కమీషన్ల కోసం మాజీ సీఎం కేసీఆర్ కక్కుర్తి పడ్డారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి, నామమాత్రపు ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని జలసౌధలో సమాచార, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు మూడు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026, ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. ' కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ. లక్షల కోట్లు వ్యయం చేసి లక్ష ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేదు.. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు, సీతారామా ప్రాజెక్టుకు రూ. 7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేండ్ల అధికారంలో కల్వకుర్తి,



నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నామని' తెలియజేశారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం కాంగ్రెస్ సర్కారును విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. వైఎస్సార్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులు చేపట్టారని చెప్పారు

### కనీసం డ్రైరన్ కూడా చేయలేదు : పొంగులేటి

సీతారామా ప్రాజెక్టుకు రూ.18,231 కోట్లకు గాను రూ. 7230 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయని రాష్ట్ర సమాచార, ~

మిగతా 8లో..

# పేదల సొంతింటి

# కలను సాకారం చేద్దాం

- గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకోసం అర్హులైన.. పేదల జాబితాను కేంద్రానికి పంపండి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ




**న్యూఢిల్లీ :** తెలంగాణలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో సొంతిల్లు అవసరం ఉన్న పేద కుటుంబాల జాబితాను వీలైనంత త్వరగా తయారుచేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ సొంతింటిని నిర్మించాలనే సంకల్పంతో 2016లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా సొంతిల్లు లేని కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2024 మార్చి నాటికి 2.95 కోట్ల పక్కా ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. మొదటి విడత గడువు ముగిసినా.. ఈ పథకాన్ని కొనసాగిస్తూ రెండో విడతలో భాగంగా 2024 నుంచి 2029 మధ్యకాలంలో మరో 2కోట్ల ఇళ్లు ఇవ్వాలని ఈ నెల 9న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామని పేర్కొన్నారు. 2018లో ఇల్లు అవసరం ఉన్నవారి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పలు రాష్ట్రాలు పాల్గొని జాబితాలు అందజేశాయని, అందులో ఇళ్లు మంజూరు కానివారితోపాటు 2011లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కులగణన జాబితాలో.. ఇంతవరకూ ఇళ్లు మంజూరు కానివారికి తొలి పాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ రెండు జాబితాలు పూర్తయిన అనంతరం.. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సొంతిల్లు అవసరం

మిగతా 8లో..

# కాగ్నిజెంట్ విస్తరణకు నేడే ముహూర్తం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగిసింది. నేడు హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్‌లో తమ కొత్త క్యాంపస్‌ను నిర్మాణం చేయనున్న నేపథ్యంలో నేడు ఉదయం సిఎం రేవంత్‌రెడ్డి దానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు. సిఎం విదేశీ పర్యటనలో పెట్టుబడులకు సంబంధించి బిజీబిజీగా గడిపారు. విదేశాల్లో జరిగిన సమావేశాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఉండే అవకాశాలు, వాటికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి సిఎం ఆయా కంపెనీల ప్రతినిధులకు వివరించారు. ఈ పర్యటనలో సిఎం తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి ఈ పర్యటనలో పాలుపంచుకున్నారు.

# బాన్సువాడలో ఉప ఎన్నికలు..! కేటీఆర్..



2లో..

# ఏసీబీ వలలో అదనపు కలెక్టర్

- అలనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడి కుమారుడు..
- నేడు ఏసిపి అధికారుల వలలో పట్టుబడ్డ అవినీతి అనకొండ.
- రెడ్ హ్యాండెడ్ గా రూ.8 లక్షలు తీసుకుంటూ డైరెక్టర్ జనరల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్.
- ఏసీబీ సోదాలలో కుప్పలు తెప్పలుగా దస్తావేజులు. లక్షలాది రూపాయల నగదు లభ్యం...?
- నిరాటంకంగా కొనసాగుతున్న సోదాలు..
- నిందితులను రంగారెడ్డి జిల్లా ఏసీబీ (ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి) కోర్టులో హాజరు పరిచిన ఏసీబీ అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ( ఖాజా భాయి)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న తపనతో అవినీతి పాల్పడే అధికారులను వారెంతటి వారైనా ఎరిపారే యాలని ప్రకటించిన నాటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏసీబీ అధికారులు దేగ కన్నేసి ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నారు. అవినీతి తిమింగలాలను ఏరిపారేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ (ఏసీబీ) జారీ చేసిన వివరాల ప్రకారం మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మదన్ మోహన్ రెడ్డి కి ధరణి నిషేధిత జాబితాలో ఉన్న విలువైన 14 గుంటల భూమిని తొలగించేందుకు గుర్రంగూడా గ్రామానికి చెందిన జక్కిడి ముత్యంరెడ్డి 8 లక్షలు రూపాయలు ఇచ్చేందుకు ఒప్పుకున్న అతను ఆ మొత్తాన్ని స్వీకరించే సమయాన రంగారెడ్డి జిల్లా ఎసిపి అధికారులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. అధికారులు జరిపిన విచారణలో ఈ మొత్తం రూపాయలు జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) ఆదేశాల మేరకు తీసుకున్నానని అతనితో నిర్ధారించుకున్నారు. అతను ప్రయాణిస్తున్న ప్రభుత్వ కారును పెద్ద అంబర్ పేట ఓఆర్ఆర్ వద్ద ఆపాలని అక్కడికి అట్టి 8లక్షల రూపాయలను తేమ్మని ఆదేశించడంతో ప్లాస్టిక్ సంచిలో ఉన్న అట్టి దక్ష రూపాయలతో ఎంబి భూపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లిన కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అందజేశాడు. అట్టి మొత్తాన్ని జాయింట్ కలెక్టర్ తన కారులో ఉంచుకొని వెళ్తున్న సందర్భంగా మాట వేసిన ఎసిబి అధికారులు జాయింట్ కలెక్టర్ కారులో పెట్టుకున్న 8 లక్షల రూపాయలను స్వాధీనపరచుకున్నారు. అక్కడికక్కడనే ఫినాల్ ప్తలీన్ పరీక్షలు నిర్వహించారు. ఏసిపి అధికారులు నిర్వహించిన కెమికల్ పరీక్షలో జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి వేలిముద్రాలను ఏసిబి అధికారులు నిర్ధారించుకున్నారు. అంతేగాక వారు నిర్వహించిన కెమికల్ పరీక్షలలో ఇరువురి చేతివేళ్లు పాజిటివ్ రిజల్ట్ రావడంతో వారిని అదుపులో తీసుకొని రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ 8 లక్షల రూపాయలను సీజ్ చేసుకొని రంగారెడ్డి జిల్లా ఎసిబి ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జ్ ముందు హాజరు పరిచినట్లు అధికారులు తెలిపారు. వీరిని ప్రభుత్వం విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇలా ఉండగా ఏసిబి అధికారులు నిర్వహిస్తున్న సోదాలలో సదరు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఏంవి భూపాల్ రెడ్డి సంబంధించిన గృహాలు, సమీప బంధువులు, బ్యాంకు లాకర్లు అతని బినామీలను గుర్తించేందుకు ముమ్మరంగా ఏసీబీ టీమ్‌లు సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు అధికారులు నిర్వహించిన సోదాలలో గుట్టలు తేప్పలుగా వ్యవసాయ భూముల దస్తావేజులతో పాటు, ప్లాట్లదస్తా వేజులను స్వాధీనపర్చుకున్నట్లు సమాచారం. అంతేగాక లక్షలాది రూపాయల నగదును కూడా స్వాధీనపరుచుకున్నట్లు తెలిసింది.

### సామాన్య కుటుంబంలో జన్మించిన జాయింట్ కలెక్టర్ ఎం వి భూపాల్ రెడ్డి

### తండ్రి నాటి తెలంగాణ సాయుధ పోరాట స్వతంత్ర సమరయోధుడు

### సాయి గూడెం గ్రామం సూర్యాపేటలో విద్యాభ్యాసం. హైదరాబాద్లో ఉన్నత చదువు

### గ్రూప్2 పరీక్షలు పాస్ అయి రెవెన్యూ శాఖలో ఉద్యోగం

ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట మండలం సాయి గూడెం గ్రామంలో సామాన్య కుటుంబంలో భూపాల్ రెడ్డి జన్మించారు. తండ్రి నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరుడయ్యాడు. తదనంతరం కష్టపడి ఉన్నత విద్యాను ఆభ్యసించి గ్రూప్ టు పరీక్షలు రాసి రెవెన్యూ శాఖలో చేరారు. మండల రెవెన్యూ అధికారిగా పదోన్నతి పొందిన అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి డివిజన్ బొమ్మలరామారం మండలం ఎమ్మార్వో గా పదవి బాధ్యతలు చేపట్టారు, తదనంతరం బీబీనగర్ ఎమ్మార్వో గా, భువనగిరి ఎమ్మారోగా, పదవి బాధ్యతలు సుదీర్ఘ కాలం పాటు నిర్వహించారు. అతనితోపాటు అతని బ్యాచ్ మేట్ వెంకట్ రెడ్డి కూడా చిన్న ప్రింటింగ్ ప్రెస్ లో కంపోజర్ గా పని చేస్తూ పరీక్షలు రాసి అతను కూడా ఎమ్మార్వో గా ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్ వీధిలో నిర్వహించారు. వెరీ బ్యాచ్ మెట్లు అశోక్ రెడ్డి, సూరజ్ కుమార్ లో పోచంపల్లి చౌటుప్పల్ లో విధులు నిర్వహించారు. ముఖ్యంగా భూపాల్ రెడ్డి, వెంక రెడ్డి వీరిరువురి మధ్య హాయ్ రా గయారాం లాంటి సమన్వయం ఉండటంతో భువనగిరి, బీబీనగర్ ఎమ్మార్వో కార్యాలయాల్లో అదిలి బదిలీ చేసుకుంటూ సుదీర్ఘ కాలం పాటు తహసిల్దార్లుగా విదులు నిర్వహించారు.వారి హాయంలో కార్యాలయాల సిబ్బందితోపాటు ప్రైవేట్ వ్యక్తులను బినామీలుగా ఎంచుకొని డబ్బులను సంపాదించే వారిని ఆరోపణలు కోక కోలాలు. సహజంగా భూపాల్ రెడ్డి విద్యావంతుడు కావడంతోపాటు లౌకికంగా తన సామాజిక వర్గానికి సంబంధించిన నమ్మకస్తులతో పాటు, తనకు నమ్మినబంటులుగా ఉన్న కార్యాలయ సిబ్బందిని ఏంచుకొని లావాదేవీలు నిర్వహించేవారు. అంతేగాక వారు సంపాదించిన డబ్బును బినామీలను ఎంచుకొని కోట్లాది రూపాయలను రియల్ ఎస్టేట్ రంగంలో వెచ్చించేవారు. అంతేకాక ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం విస్తరింస్తున్న సందర్భాలలో ఆయన సంపాదించిన అక్రమార్జునను వెచ్చించి కోట్ల రూపాయలు సంపాదించినట్లు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్వో గా,తహశీల్దార్ గా యాదాద్రి భువనగిరి జిల్లా లోనే సుమారు మూడు దశాబ్దాల పాటు విధుల్ని నిర్వహించిన అనంతరం పదోన్నతి పై రంగారెడ్డి జిల్లా కలెక్టరేటు కు బదిలీపై వెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సూర్యాపేట ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం కెసిఆర్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మంత్రి కావడంతో అతని వద్ద ఓఎస్ డి గా విధులను నిర్వహించారు. తదనంతరం ఆర్డీవో బదిలీపై మళ్ళీ భువనగిరికి చేరుకున్నారు చేరుకున్నారు. కొన్ని దశాబ్దాల పాటు భువనగిరి డివిజన్ లోనే రెవెన్యూ అధికారిక విధులు నిర్వహించడం తో అతని నెట్వర్క్ ప్రతి గ్రామంలో విస్తరించి ఉండటంతో అతను ఎవరికి నొప్పియ్యకుండా నెంబరి కేసులలో, రెవిన్యూ వివాదాస్పద కేసులలో తన లౌకికత్వాన్ని ప్రదర్శిస్తూ తన స్వాహాకార్యాన్ని గంధర్వులు నిర్వహిస్తున్నట్లు గుట్టుచప్పుడు కాకుండా కోట్లు సంపాదించినట్లు ప్రజలు బాహాటంగానే చర్చించుకునేవారు. అంతేగాక జిల్లా కలెక్టర్ల వద్ద

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
14-08-2024



## గురుకుల విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లు, వంటగది, బెడ్రూంలు, మరుగు దొడ్లు, డ్రైనేజీనీ, పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల విద్యార్థులకు ఎలాంటి సమస్య రానీయ కుండా చర్యలు తీసుకో వాలన్నారు. పరిసరాల శుభ్రంగా ఉంచాలని, నాణ్యతతో కూడిన వసతి భోజనం కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాల కళాశాలకు రావాలని, చక్కగా చదువుకోవాలని చదువు మనిషిని ఉన్నతం గా నిలబెడుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ రైతులకు రుణ మాఫీ సొమ్ము అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని సొసైటీ కి సంబంధించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ సొమ్మును రైతులయొక్క ఖాతాలకు జమ చేయడం జరిగింది. రెండు రోజులలో సొసైటీకి సంబదించిన మొత్తం రైతులకు చెందిన రుణమాఫీ సొమ్మును వారి ఖాతాలకు పూర్తిగా జమ చేయడం జరుగుతుంది.. రుణమాఫీ సొమ్ము వారి ఖాతాలకు జమ కాని యెడల అట్టి రైతులు వెంటనే చింతకాని సొసైటీ కార్యాలయంలో సంప్రదించి రుణమాఫీ సొమ్ము పొందగలరు. రుణమాఫీ పొందిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు .కార్యక్రమంలో చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ మాదిన్ని రవి,బ్రాంచ్ మేనేజర్ చైతన్య, సొసైటీ సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్స్ కొల్లి గోవిందరావు, వలవల రామారావు, రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుండ రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఈనెల15 న వైరాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పాల్గొనే భారీ బహిరగసభను జయప్రదం చేయాలని రావినూతల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టి కొండ రామకృష్ణ, కోరారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ హామీలో భాగంగా ఇప్పటికే 90 శాతం మంది రైతులకు లబ్ధి చేకూరిందని, రెండు లక్షల వరకు ఉన్న రుణాలను కూడా రేపటి బహిరం గ సభలో ప్రకటించబోతున్నారని దీని ద్వారా రాష్ట్రంలోని, సుమారు రెండు లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు దేశంలోనే తొలిసారి,రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయటం కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందని రాబోయే రోజుల్లో ఆరుగ్యారెంటీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలతో సు పరిపాలన అందిస్తామని తెలిపారు, ఈ బహిరంగ సభకు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగసభను, విజయవంతం చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్



సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన మల్లేపల్లి అరుణ మధుసూదన్ రెడ్డి,కి రూ. 49,500ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో ఈ చెక్కులను మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు,కేసని మల్లయ్య,సుర్వి అంజయ్య,ఆరుట్ల శంకరయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు పాము యేసు ఆధ్వర్యంలో నాగులవంచలో మంగళవారం నిర్వహించారు. ఈరోజు సందర్భంగా మహిళలకు జాకెట్ ముక్కలు, విద్యార్థులకు చాకోలెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షలు అంబటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పాము మరియమ్మ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెగ్గళం పాండు రంగచారి, బొల్లంకొండ రామారావు, అలస్యం బస్వయ్య, మురళీ తదితరులు పాలొగొన్నారు.

# బాన్సువాడలో ఉప ఎన్నికలు..!: కేటీఆర్..

### బాన్సువాడ నియోజకవర్గం పార్టీ శ్రేణులతో కేటీఆర్ సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:







బాన్సువాడ లో ఉప ఎన్నికలు ఖాయమని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు .పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు హైదరాబాద్ లోని నంది నగర్ నివాసంలో మంగళవారం కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు... పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించిన పార్టీని విడడం ఆయనకే నష్టమని చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని విడడం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్టకాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్ళు అయినా సరే వదిలిపెట్టేది లేదని, వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెప్తారని కేటీఆర్ హెచ్చరిం చారు. కాంగ్రెస్ లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్ళు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని, మార్పు పేరుతో జనాన్ని ఏం మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారంలో ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ, కార్యకర్తలు మాత్రం పార్టీ విడలేదని, టిఆర్ఎస్ కు కార్యకర్తలకు కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెప్తారని కేటీఆర్ భీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడిన, గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా టిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్ కు తెలిపారు. బాన్సువాడ నుంచి పెద్ద ఎత్తున బారాస కార్యకర్తలు, నాయకులు, కేటీఆర్ ను కలిశారు. తాను అండగా ఉంటానని కేటీఆర్ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్, బారాసా నియోజకవర్గ నాయకుడు, షేక్ జుబేర్, మాజీ వార్డ్ సభ్యుడు మోచి గణేష్, మలిదశ ఉద్యమకారుడు బురిగారి మహేష్, బారాస నాయకులు శివ సూరి ,ఆటో మౌలా, గౌస్, తదితరులు, పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బోనకల్ మండల కేంద్రంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలోని ఇరిగేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది వారికి రావలసిన యూనిఫాం ఇళ్ల స్థలాలు ఇప్పించడం గురించి తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి రమణారెడ్డి ,శ్రీనివాస్రావు జాయింట్ సెక్రెటరీ దుప్పటి వెంకటేశ్వర్లు . ఆర్గనైజింగ్ సెక్రటరీ సైదులు పబ్లిసిటీ సెక్రటరీ సురేష్ గౌరవ అధ్యక్షులు శ్రీ ఎం వెంకటి, నాగేశ్వరావు పాల్గొనీ ప్రసం గించారు .ఈ కార్యక్రమం అనంతరం మధిర డివిజన్ నుండి ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డిఈ తమ్మారపు వెంక టేశ్వర్లు, ఏఈ కూరపాటి రాజేష్, కార్యాలయ సిబ్బంది అహ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## దామరంచలో ఉచితంగా భక్తులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో సోమవారం రాత్రి కంకణాల అరవింద్ కుమార్ గుప్త, స్వచ్ఛభారత్ టీం నాయకుడు మో చి గణేష్ ఆధ్వర్యంలో గ్రామానికి వెళ్లి శివాజీ యూత్ కు ఉచితంగా భగవద్గీతల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత ప్రాముఖ్యత గురించి మల్లికార్జున్ గురు స్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం స్వామీజీ, మోహన్ మహారాజ్, గ్రామస్తులు, తదితరులు , పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వాలి

### గురుకులాలు అభివృద్ధి చేయాలి

### సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే ఆర్.కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం

### పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ విద్యార్థి సమస్యలు గురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7,000 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు అభివృద్ధి చేయాలి గురుకుల పాఠశాలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటనీ ఎమ్మెల్యే , ఎంపీ మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు. 60శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీ మీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు, ఎంపిటిసి, జెడ్పిటిసిలు అయితే గిట్ల ఓర్వలేరా హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉడికించి కొట్టింది మరువకురి మల్లాది కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు ఈ సమావేశంలో గొలుసుల మధు,వైష్ణవి,మహేష్, విఘ్నేశ్వరి, సంధ్య, మారుతి, భాస్కర్, ఉమాదేవి, వాసు,తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్



లాయర్స్ ఫోరం రం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భువనగి రి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన భారతదేశానికి ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్లో రిజర్వేషన్ల ఉద్యమం నెపంతో అనేక మందిని హింసలకు గురి చేస్తూ చంపటం అనేది చాలా దుర్మార్గం అందులో ముఖ్యంగా హిందువులను టార్గెట్ చేస్తూ మహిళలను మానభంగాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వ్యక్తులందరి పైన చర్యలు తీసుకోవాలని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ తరపున డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా హిందువులపై జరుగుతున్నటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ పోరం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్, భీమ్ రావు మహేష్, హనుమంతు పటేల్ మల్లేష్ యాదవ్ సాయి బాబా అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## పిఎస్ఆర్, కేబిఆర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ ఎంపీపీ భూనేకర్ జ్యోతి ప్రకాష్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ మంత్రి వర్యులు మాజీ సభాపతి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి( పిఎస్ఆర్) ని, మ తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ (కేబిఆర్) లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానిచ్చిన బాన్స్ వాడ మాజీ వైస్ ఎంపీపీ ప్రకాష్ దేశాయిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి. ఈ కార్యక్రమంలో దేశాయిపేట్ గ్రామస్తులు అయ్యాల ఆనంద్,శాసకబీర్,ఆప్కో నగేష్, పండరి గౌడ్ , బసప్ప ,మోచి సయ్యరామ్ , బంజా మల్లికార్జున్ , గంగప్ప, గాండ్ల సాయిలు, సాయగౌడ్, కృష్ణమూర్తి , సంతోష్ గౌడ్ , తులసి రాం , సాయిలు, వీరప్ప, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-08-24)M_times of varha main (13-2).qxd 8/14/2024 6:29 AM Page 3



# గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



గ్రామాల్లో స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై అదనపు కలెక్టరు జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం రాష్ట్ర బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు బాగా కష్టపడ్డారని తెలిపారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందిని ఆగస్టు 15వ తేదీన సన్మానిస్తామని చెప్పారు. గతంతో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని,కానీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మండలాల వారిగా రివ్యూలు చేసి సమగ్ర నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం - పచ్చదనం' డ్రైవ్ కొనసాగుతుందని చెప్పారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. పారిశుధ్య లోపాలపై పత్రికల్లో వార్తలు వస్తే సరిదిద్దాలన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని అన్నారు. జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చాలన్నారు. మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. మెదక్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డి శ్రీనివాసరావు జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు 'స్వచ్ఛదనం - పచ్చదనం' డ్రైవ్ కొనసాగిస్తామన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారిస్తామన్నారు. జీపీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్‌తో పాటు వారు చేసిన పనుల వివరాలను తెలియజేయాలని జిల్లా అధికారులకు సూచించారు.మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని అధికారులకు సూచించారు. అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళా శక్తిలో చేర్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వర సర్వేలు చేసి జ్వర నివారణకు చర్యలు చేపడుతున్నామని మంత్రి గారికి జిల్లా అదనపు కలెక్టర్ వివరించారు.

## బైకుల దొంగ అరెస్టు చేసిన పోలీసులు




### చేగుంట ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు

### మాసాయిపేట వద్ద దొరికిన దొంగ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా చేగుంట మండలం మాసాయిపేట లో ఉదయం వాహనాల తనిఖీలో భాగంగా చేగుంట ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా జలసాల కి అలవాటు పడి ద్విచక్ర వాహనాలు చోరీకి పలపడుతున్న వ్యక్తి పోలీసులు అరెస్టు చేశారు. మెదక్ ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేటకు చెందిన జనార్ధన్ జలసాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలు చోరీకి పాల్పడుతున్నాడని ఈరోజు ఉదయం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నగా మాస పేట గ్రామంలో జనార్ధన్ పట్టు పడ్డాడని అతని నుంచి 15 బైకులు స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించామని తెలిపారు.

## కృష్ణ మాదిగకు స్వాగతానికి వెళ్లిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధకుడు మూడు దశాబ్దాల అలుపెరుగని సామాజిక ఉద్యమాల సూర్యుడు, వర్గీకరణ సాధించుకుని హైదరాబాద్ గడ్డమీద అడుగు పెడుతున్న మందకృష్ణ మాదిగాకు స్వాగతం పలకడానిక మంగళవారం స్థానిక తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ విజయోత్సరాలకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతరాజు సురేష్ మాదిగ, కందుకూరి శ్రీనివాస్, గోపాల్ దాస్ రమేష్,వేముల సతీష్,కందుకూరి చంద్రం, కందుకూరి మహేష్,కందుకూరి సోమేశ్, మహేష్ ,మహేష్ జేరిపోతుల కొండయ్య,కందుకూరి కోల రవి, కొంగరి సోమల్లు, కారుపాటి నాగార్జున్, పేరాల జగన్, కందుకూరి యాదగిరి, కందుకూరి యాదగిరి, కపిల్, పోతరాజు సైదులు, కందుకూరి ఎల్లమ్మ, పత్తేపురపు సుమలత ఇటకాల భాగ్యమ్మ, కందుకూరి కవిత కందుకూరి రేణుక ,కందుకూరి రజిత, కందుకూరి ఈశ్వరమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి..

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో మంగళవారం 'రోడ్డు సేఫ్టీ కమిటీ ' అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని , రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.హెల్మెట్ పై ప్రజల్లో మరింత అవగహన కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బోర్డ్ లు,సూచికలు, సైన్ బోర్డ్ లు,రేడియం బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు.మూల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డ్ లు , స్పీడ్ లిమిట్ బోర్డ్ లు ,ఏర్పాటు చేసి , రోడ్డు గుంతలను పూడ్చి వేయాలన్నారు.స్పీడ్ బ్రేక్ లు ఏర్పాటు చేసి, మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,రోడ్డు మరమ్మత్తులలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక పౌరుడు తెలుసుకోవాలని, రోడ్డు భద్రత పై బాధ్యత కల్గి ఉండాలన్నారు. దేశం లో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందన్నారు.ప్రతి 3 నిం: లకు రోడ్డు ప్రమాదాల వల్ల ఒకరు చనిపోతున్నారని తెలిపారు.కొద్ది పాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఎక్కువ శాతం అధిక వేగం తో రోడ్డు పై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు పై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రతగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు నిబంధనలను,సూచనలను పాటిస్తూ వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు గల చర్యలను అదికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ,పోలీసు,ఎక్సయిజ్,జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారుల ను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని విడియో సమావేశ మందిరంలో మంగళవారం మత్తు పదార్థాల రవాణా ను అరికట్టాలని జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాల , కళాశాలల, యువత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో పని చేస్తున్న వారి నీ పసిగట్టలని , పాఠశాలలు, కలశాలలు , కిరణా ,మెడికల్ షాపు ల పై నిఘా పెంచాలని,పాను షాపులను పరిశీలించాలని, కిరణా షాపు లలో అమ్మే చాక్లెట్స్ , ఇతర తిను బండారాలు ను పరిశీలించాలని, పారిశ్రామిక ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని, మెడికల్ షాపు లా దగ్గర సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవన్నారు. యువత తెలిసి తెలియక మత్తుకు బానిసై బంగారం లాంటి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అన్నారు.యువత డ్రగ్స్ , కొకైన్ ,గంజాయి లాంటి మత్తు పదార్థాల వల్ల చాలా అనర్థాలు కలుగుతాయి అన్నరు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతతను కోల్పోతున్నరాని, తల్లి తండ్రుల కూడా పిల్లల ప్రవర్తన ను తెలుసుకోవాలి అని, పిల్లల ప్రవర్తన లో మార్పు అనిపిస్తే పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జడపీ సీఈఓ ఎల్లయ్య,డి ఈ ఓ,రాధా కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,ఎక్సైజ్ అధికారులు,జిల్లా అధికారులు ,సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## బోర్లం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లమ్ లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం మహెూత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అయ్యల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో మొక్కలు నాటి పెంచే విధంగా కృషి చేయాలని, మొక్కల ప్రాముఖ్యతను,ఉపయోగాలను ఇతరులకు తెలియచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చైతన్య,మౌనిక విద్యార్థులు. పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ఎంపీడీవోకు బిజెపి నాయకుల వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని 25 గ్రామపంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై మంగళవారం బాన్సువాడ ఎంపీడీవో బషిరుద్దీన్ కు మండల బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించారు. నిధుల దుర్వినియోగంపై సమగ్ర స్థాయిలో విచారణ జరిపించి, సంబంధిత అధికారుల పైన శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి ,గ్రామ అభివృద్ధికి ఆ నిధులను ఉపయోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో

### జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సైన్యం మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ,శాసన మండలి సభ్యులు యాదవ రెడ్డి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో నమోదు కాబడిన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక కేసులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనిత్తెన పకు ప్రశ్నలకు జిల్లా అధికారులు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, పోలీస్ అధికారులు,జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేద్దాం..

### హర్గర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు







టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారు మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు భారతదేశంలో ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని,చిన్న వయస్సు నుండి విద్యార్థులలో జాతీయవాదం పెంపొందాలని, స్వతంత్ర సమరయోధుల చరిత్ర విద్యార్థుల కు బోధించాలని,అన్ని మతాలను సమానంగా చూసేదే భారతదేశమని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంలన్ రెడ్డి , శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు నాయిని ప్రసాద్ నందా రెడ్డి ,ప్రభాకర్ ,రంజిత్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ,ఓబిసి మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ గారు, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు నిర్మల రాకేష్ , సాయి సన్నీ, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.

TIMES OF VARTHA (14-08-24)M_times of varha main (13-2).qxd 8/14/2024 6:29 AM Page 4



## హైదరాబాద్ కు తరలిన ఆర్పిఐ(ఏ)నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్ర సామాజిక న్యాయశాఖ,సాధికారత సహాయ మంత్రి గా ముచ్చటగా మూడోసారి మంత్రి పదవి చేపట్టి, మొదటిసారి హైదరాబాద్ విచ్చేస్తున్న రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జాతీయ అధ్యక్షుడు రాందేవ్ అథవాలే కు స్వాగతం పలికేందుకు జిల్లాకు చెందిన ఆర్పిఐ(ఏ) నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు.ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించి,అనంతరం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆర్పిఐ(ఏ) నేతలు మాట్లాడుతూ,మొదటిసారి హైదరాబాద్ విచ్చేస్తున్న ఆర్పిఐ(ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి రాందేవ్ అథవాలే కు ఘన స్వాగతం పలకడంతో పాటు అనంతరం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య విజ్ఞాన భవన్ లో నిర్వహించూ భారీ బహిరంగ సభకు సైతం హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.హైదరాబాద్ తరలిన వారిలో పార్టీ జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి, ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, జాయింట్ కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్, నాయకులు మామిడిపల్లి ప్రకాష్, భారతపు తిరుపతి కలరు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

### జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె ఆగస్టు 21, 22 తేదీలలో మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని, శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం. సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం .జిల్లా ప్రధాన కార్యదర్శి .మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.మంగళవారం రాఘవపురం ఎక్స్ రోడ్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1934లో పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించిన వ్యవసాయ కార్మిక సంఘం నేడు దేశవ్యాప్తంగా శాకోప శాఖలుగా విస్తరించి పేద వర్గాల హక్కుల కోసం. భూమి,భుక్తి విముక్తి కోసం కూలి, ఉపాధి హామీ చట్ట రక్షణకై. సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. సమాజంలో నూటికి 70 శాతం గా ఉన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, సంపదను సృష్టిస్తూ సమాజానికి భోజనం పెడుతున్న వీరికి ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్టలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు,జబ్బు చేస్తే సరైన వైద్యం, పిల్లలకు విద్య, ఉపాధి అందుబాటులో లేదని అన్నారు వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశించిన తర్వాత కూలీలకు చేతినిండా పని లేక పస్తులు ఉంటూ పొట్ట చేత పట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు . పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా వ్యవసాయ దారుల జీవితాలు దుర్భరంగా మారిందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల మూలంగా సామాన్య ప్రజానీకం పొట్టనిండా తిండి లేని పరిస్థితికి దిగజారింది అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న కనీస వేతన చట్టం, ఉపాధి హామీ చట్టం, అసైన్మెంట్ చట్టం, అటవీ హక్కుల చట్టం అమలుకు నోచుకోవడం లేదన్నారు.



అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు అవుతున్న ,నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కేవలం ఒకటి రెండు వాగ్దానాలు మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. భూమిలేని పేదలందరికీ ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,కార్యకర్తలను,ప్రజలను చైతన్యం చేసేందుకు జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు పోరాటాల పురిటి గడ్డ మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతుల విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల. కార్యదర్శి కిన్నెర పోతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు,జంపాల స్వరాజ్యం,నాయకులు నామాసింగ్, అంజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లవాగు పై వెంటనే వంతెన నిర్మించాలి

### టిడిపి నేత సంజయ్ కుమార్

### జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని ఊరు మందమర్రి గ్రామ సమీపంలోని రాళ్లవాగు పై వెంటనే వంతెనను నిర్మించాలని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ,మండలంలోని ఊరు మందమర్రి మామిడ గూడెం,పెద్ద ధర్మారం గ్రామాల మధ్య గల రాళ్లవాగు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో పొంగిపొర్లడంతో పక్కనే ఉన్న మందమర్రి పట్టణానికి రాకపోకలు నిలిచిపోతున్నాయని, దీంతో పాఠశాల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, అదేవిధంగా ఎంతోమంది గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి పోలేక, ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నిత్యం నిత్యవసరుకులు, కూరగాయలు తదితర వాటికై ఆయా గ్రామాల ప్రజలు సుమారు 15 కిలోమీటర్ల దూరం తిరిగి పోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ వాగులో గతంలో ఒకరిద్దరు ముసలి వాళ్లు కొట్టుకుపోయిన సంఘటనలు సైతం కలవన్నారు. వెంటనే ప్రజల సౌకర్యార్థం రాళ్లవాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. స్పందించిన జాయింట్ కలెక్టర్, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, సమస్యను తొందరలో పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫా, పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, నాయకులు కారం రాజు, జయశ్రీ, జూపాక సంధ్య, నర్సయ్య, రసూల్, తిరుపతి, నాగలక్ష్మి, ఓదెలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరూ 77వ దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ ఇంటిపై తప్పనిసరిగా జాతీయ జెండాను ఎగరవేయాలని భారతీయ జనతా పార్టీ(బిజెపి) భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని వేపాలబోడ నుండి కొత్తగూడెం వరకు బిజెపి పార్టీ మోర్చా నాయకులతో కలిసి జాతీయ జెండాలను చేత భూమి ద్విచక్ర వాహనాలపై తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భీమారం మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్,మాడెం శ్రీనివాస్ లు మాట్లాడుతూ,దేశ ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్,చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే, ఇక్కడి యువతకు 40 వేల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి,ఇప్పటివరకు ఒక్కరికి సైతం ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. కానీ తన కుమారుడైన గడ్డం వంశీకృష్ణ కు మాత్రం ఎంపీగా ఉద్యోగం ఇప్పించుకున్నాడని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి,ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు స్థానిక యువతకు ఇచ్చిన హామీ మేరకు 40 వేల ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఇంచార్జ్ ఆలం బాపు,ప్రధాన కార్యదర్శి వెల్పుల రాజేష్ యాదవ్, ఆవిడపు సురేష్,దుర్గం కత్తెరసాల,ఆకుదారి శంకర్,మల్లేష్,సెగ్గం మల్లేష్,మంతెన సుధాకర్, దుర్గం మహేష్,ఆకుదారి లచ్చన్న,యువమోర్చా అధ్యక్షులు సెగ్గం సందీప్, ప్రధాన కార్యదర్శి దూట వినోద్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మేడి విజయ, కొత్తపల్లి మధు పాల్గొన్నారు.

## టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఎండి ముజాహిద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణానికి చెందిన ఎండి ముజాహిద్ ను టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు డిపార్ట్మెంట్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ముజాహిద్ కు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎండి ముజాహిద్ గతంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ గా, టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి గా , కాంగ్రెస్ పార్టీ డిజిటల్ మెంబర్ షిప్ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గా పనిచేశారని గుర్తు చేశారు. అనంతరం ముజాహిద్ మాట్లాడుతూ, టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అవకాశం ఇచ్చిన విభాగం చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డికి ,రాష్ట్ర కన్వీనర్ గీత అయినాల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును నివారించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును నివారించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. మండలంలోని సండ్రోనిపల్లి గ్రామ శివారులో బంగారి సంపత్ కు చెందిన పొలంలో వరికి ఎండాకు తెగులు ఆశించినట్లు గుర్తించిన ఆయన మంగళవారం తెగులు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును నివారించేందుకు రైతులు పొలంలో మురుగునీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, నత్రజని సంబంధిత ఎరువులు తక్కువ మోతాదులో ఎక్కువ దఫాలో వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలని, పొలం గట్లు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తెగులు తీవ్రంగా ఆశించినప్పుడు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా కాపర్ సల్ఫేర్ 30 గ్రాములతో పాటు ప్లాంటామైసీస్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి, పైరుపై పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వాంబే కాలనీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### వాంబే కాలనీ అభివృద్ధి కొరకు నా వంతు

### సహాయ సహకారాలు అందిస్తాను...వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ అసోసియేషన్ ఎన్నికలలో నూతనంగా గెలుపొందిన అసోసియేషన్ సభ్యులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ వాంబే కాలనీ అభివృద్ధి కొరకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాంబే కాలనీ ప్రెసిడెంట్ కె.మురళి, జనరల్ సెక్రటరీ డి.శ్యామల రావు, వేణు గోపాల్, ఎత్తరి శ్రీను, వాంబే కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలంతో ఈ సమాజాన్ని ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క పాత్రికేయులకే ఉంది

### శేరిలింగంపల్లి నియోజకవర్గ పాత్రికేయులకు వారి అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా కృషి చేసే బాధ్యత తీసుకుంటాం.. ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజె-ఐజేయు) ఆధ్వర్యంలో మియపూర్ అశోక గ్రాండ్ హోటల్ నందు ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నూతన అధ్యక్షులు/కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ జనాబ్ హమీద్ పటేల్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్..శేరిలింగంపల్లి నియోజకవర్గ (టియూడబ్ల్యూజె-ఐజేయు) నూతన అధ్యక్షులు కొండ విజయ్ కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో పాల్గొని కమిటీ సభ్యులను అభినందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేయగలిగే శక్తి ఒక్క పాత్రికేయులకే ఉంటుందని,వారి కలంతో ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచే రాజకీయ నాయకులకు,సమాజంలో ఉన్న అనేక మంది విద్య/వైద్య/సేవ రంగాల్లో ఉండే వారికి ప్రజల్లో సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక రంగం పాత్రికేయ సోదరులు అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పాత్రికేయ కుటుంబాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని వారికి హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో (టియూడబ్ల్యూజె-ఐజేయు) సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి కాలనీ ఫిష్ మార్కెట్‌లో గల అవకతవకల పై బండి రమేష్ సీరియస్

### గంగ పుత్రులకు, ముదిరాజ్ లకు అన్యాయం జరిగితే సహించేది లేదు.

### త్వరలో సమస్యను పరిష్కరిస్తా : బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ 114వ డివిజన్ లో ఫిష్ మార్కెట్ లో గల అవకతవకలను పరిశీలన విషయమై కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ గౌరవనీయులు బండి రమేష్ పరిశీలనకు వచ్చారు. మార్కెట్ అంతా తిరిగి ప్రతి ఒక్కరి నుంచి వివరాలు సేకరించారు పేరుకి 86 షాపులు ఉన్న లోపల నడిచేటివి 30 షాపులు మాత్రమే అవి కూడా సంబంధించిన గంగపుత్రులు కాకుండా పల్లె కార్లు మత్స్యకారులు కాకుండా వేరే కమినిటి వారు అసోసియేషన్ లో ఉండటం ముస్లిం కమ్మ కాపు వారు ఆ షాపులలో అలాట్మెంట్ పేర్లు ఉండటం గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయం మీద బండి రమేష్ అక్కడ అసోసియేషన్ ను జీహెచ్ ఏం సి అధికారుల ను నిలదీశారు, జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆ రెంట్ అమౌంట్ ఏవరికీ వేళ్ళు తున్నది ఏఇని అడగడం జరిగింది అవి వారికి రాకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం జరుగుతుంది పేపర్లో షాప్ రెంట్ 1500 నుంచి 2000 ఉండగా దానికి బినామీలుగా ఉన్న వారు 15.000 నుంచి 20,000 వేలు రెంటల్ బాహాటంగా వసూలు చేస్తున్నారు ఏకంగా ఒక టిఆర్ఎస్ నాయకుడు అయితే ఫిష్ మార్కెట్ కు సంబంధించిన షాపు మొత్తాన్ని టిఫిన్ సెంటర్ కి 25.000వేలు కి ఇవ్వడం జరిగింది ఇవన్నీ బండి రమేష్ దృష్టికి రావడంతో సమ్మ%శీ%దిత అధికారులకు దీన్ని తెలియజేసారు. వెంటనే ఈ పాత అసోసియేషన్ ను రద్దు చేయాలని బినామీలుగా ఉన్న అథెర్ కులాల వారిని తొలగించలనివారు చేప్పారు. గంగ పుత్రులు ముదిరాజులు మత్స్యకారులు లేక ఎస్టీ ఎస్టీలు కాని వారందరినీ వెంటనే షాపులు ఖాళీ చేయించాలని అధికారులకి తెలియజేశారు అలాగే అర్హులైన గంగపుత్రులు ముదిరాజ్ ఉపాకులస్తూలు అందరికి పేద బడుగు బలహీన వర్గానికి ఇక్కడ షాపులలో అవకాశం కల్పిస్తానని వారందరికీ మాటిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కూకట్పల్లి అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర డివిజన్ ఉపాధ్యక్షులు దిండి అరవిందరేడ్డి, రాజు ముదిరాజ్, మేకల మైకల్, లుంగీ రాజు, రవి, సంజీవ రావు, పొడుగు అప్పారావు, రంగా స్వామి, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, సంతోష్, కొమ్ము బాబు, బి బ్లాక్ రేష్మ, సంధ్య, డివిజన్ ప్రెసిడెంట్ రజిత, జోజమ్మ, యమున, రాజ్యలక్ష్మి, మార్దుమ్, శివ చౌదరి, బాబ్జి, బచ్చుమల్లి వెంకటేశ్వర్ రావు, గిరి, అది బాబు, తదితరులు పాల్గొన్నారు....

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
14-08-2024



# కొత్తగా 46 గ్రామపంచాయతీలు...

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఉమ్మడి మెదక్ జిల్లాలో మరో 46 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. 'స్థానిక' ఎన్నికల కసరత్తు ప్రారంభమైన నేపథ్యంలో నూతన ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. 2018లో కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. తర్వాత పలు గ్రామాల నుంచి డిమాండ్లు రావడంతో ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విన్నవించారు. అధికారులు పరిశీలించి ఏర్పాటుకు గెజిట్ విడుదల చేశారు.

1,661కు చేరనున్న జీపీలు 2018లో ప్రభుత్వం అనుబంధ గ్రామాలు, తండాలు పంచాయతీలుగా ఏర్పాటు చేసిన విషయం విదితమే. అయినా కొన్ని అనుబంధ గ్రామాల్లో కొత్త పంచాయతీల ఏర్పాటుకు డిమాండ్లు తెరపైకి వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఆయా గ్రామాల ప్రజల వినతుల మేరకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విన్నవించారు. అప్పటి ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. స్థానిక ఎన్నికల ప్రకటనకు ముందే గెజిట్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయా పంచాయతీల్లో నిర్వహణకు మార్గం సుగుమం కానుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 46 గ్రామ పంచాయతీలు పెరగనున్నాయి. సిద్దిపేటలో 15, సంగారెడ్డిలో 9, మెదక్ జిల్లాలో 22 కొత్తగా ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 1,615 గ్రామ పంచాయతీలుండగా కొత్తవాటితో 1,661 కానున్నాయి. గెజిట్ ఆధారంగా ఆయా గ్రామ పంచాయతీల ఏర్పాటు చేస్తూ కలెక్టర్లు త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అనుబంధ గ్రామాలు వేరుపడి పంచాయతీలుగా మారడంతో అక్కడి వార్డుల విభజన చేయనున్నారు. పంచాయతీలోని మొత్తం ఓటర్లను ఇంటినంబర్లతో సహా భౌగోళికంగా వార్డుల విభజన చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మార్చుతారా? లేదా పాత రిజర్వేషన్లను అనుసరించి ఎన్నికలు నిర్వహిస్తారా? అనేది తెలియాల్సి ఉంది. అక్కన్నపేట




గ్రామం ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం ప్రస్తుతం పంచాయతీల సంఖ్య 1,615 కసరత్తు షురూ చేసిన కలెక్టర్లు ఉత్తర్వులు జారీ అయ్యాక.. గెజిట్ వచ్చింది... త్వరలో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాక నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు కానున్నాయి.

## వివేకానంద నగర్ లో సీసీ రోడ్లను పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



### త్వరగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలి... రోజా దేవి రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిషన్ లో గల హనుమాన్ నగర్ ఈనాడు కాలనీ లో మంజూరు అయిన సీసీ రోడ్లను అధికారులు స్థానిక అసోసియేషన్ మెంబర్స్ తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ ఈనాడు కాలనీలో జరుగుతున్న సిసి రోడ్ పనులు హనుమాన్ నగర్ లో మంజూరు అయిన సిసి రోడ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ఆశ హెచ్ ఏం డబ్ల్యూ ఎస్ మేనేజర్ ప్రియాంక స్థానిక నాయకులు విటల్, నరసింహ, ఎర్రన్న ,టైల్ శీను, నారాయణ పాల్గొన్నారు...

## సాటి ఉద్యోగికి అండగా నిలిచిన హెూంగార్డ్ ఉద్యోగులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భార్య వియోగంతో బాధ పడుతున్న తోటి హెూంగార్డ్ కు మందమర్రి సర్కిల్ పరిధిలోని హెూంగార్డ్ ఉద్యోగులు అండగా నిలిచారు. పట్టణానికి చెందిన హెూంగార్డ్ రంజాన్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, సర్కిల్ పరిధిలోని హెూంగార్డులు అందరు కలిసి సేకరించిన 12,500 నగదు, 25 కిలోల బియ్యాన్ని పట్టణ ఎస్ఐఎస్ రాజశేఖర్ చేతులమీదుగా రంజాన్ కు అందజేశారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ సైతం హెూంగార్డ్ రంజాన్ కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో హెూంగార్డులు దాసరి శ్రావణ్ కుమార్, దుమ్మటి రాజేష్, గంధం రమేష్, చంద్రమోహన్, టి రమేష్, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, సర్కిల్ పరిధిలోని హెూంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియా నుండి 14 మంది ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నుకోబడ్డ ఉద్యోగుల దంపతులను ఆగష్టు 15న ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 13మంది ఉత్తమ కార్మికుల దంపతులను ఏరియా జిఎం జి దేవేందర్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ సింగరేణియుడిగా ఏరియా నుండి ఎంపికైన శాంతిఖని గని హెడ్ ఓవర్ మెన్ పొట్ట రామలింగయ్య ను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించూ సెంట్రల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానం, బహుమతి, ప్రశంస పత్రం అందజేస్తారన్నారు. కాగా ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో ఆర్కేపి ఓసిపి నుండి జనరల్ మజ్దూర్ కల్వల శంకర్, ఈపి ఆపరేటర్ ముద్దసాని చంద్రమోహన్, కేకే ఓసిపి నుండి ఈపి ఆపరేటర్ పల్లపు మల్లేష్, జనరల్ మజ్దూర్ ముద్దసాని కోటయ్య, కాసిపేట 1గని నుండి హేమర్ మ్యాన్ మంద సమ్మయ్య, కోల్ కట్టర్ సిహెచ్ రాజు, కాసిపేట 2 గని నుండి జనరల్ మజ్దూర్ గోలెం శ్రీనివాస్, ట్రామర్ గంగారపు వేణుగోపాల్, శాంతిఖని గని నుండి మైనింగ్ సర్దార్ బానోత్ భరత్, టెండాల్ జంగం శ్యాం కుమార్, కేకే 5 గని నుండి కోల్ కట్టర్ ఏ రాజశేఖర్, టింబర్ మ్యాన్ డి మొగిలిలు కలరు.

## ఎడపల్లిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






హర్ ఘర్ తీరంగా అభియాన్ లో భాగంగా మంగళవారం ఎడపల్లి మండలకేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం మండల అధ్యక్షులు తోట వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ జాతీయ జండాతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు తోట వెంకటేష్ మాట్లాడుతూ. ప్రతీ ఒక్కరూ దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తు చేసుకొని దేశ అభివృద్ధికి పునఃరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని అన్నారు. బిజెపి ఉపాధ్యక్షులు బండారి నర్సింలు, ఐటీ సెల్ సోషల్ మీడియా ఇంచార్జి ప్రేమ్ కుమార్, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాకేష్, గంగాధర్, సుధాకర్, కిరణ్, దేవరాజ్, పవన్, సాయికుమార్, సంపత్, మహేష్, హరీష్ కుమార్, రాజు, గణేష్, నరేందర్, పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ అబ్దుల్లా అరెస్టు..

## 14రోజుల రిమాండ్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం గోశాల రోడ్డు ప్రాంతానికి చెందిన అబ్దుల్లా(30) అనే రౌడీషీటర్ ను అరెస్టు చేసి కోర్టులో మంగళవారం హాజరు పరచడం జరిగిందని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. కోర్టు న్యాయమూర్తి సదరు రౌడీషీటర్ కు 14 రోజుల రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. సీఐ వీరయ్య తెలిపిన వివరాల ప్రకారం రౌడీ షీటర్ అబ్దుల్లా స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ, డబ్బులు ఇవ్వాలని వేధింపులకు పాల్పడుతున్నాడని అందిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తిపై గతంలోనే పలు కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు..

## చదరంగంతో మేధస్సుకు పదును




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రీడలు అనేకం బుద్ధి బలం, కండబలంతో ఆడడం జరుగుతుండగా చదరంగం మాత్రం మేధస్సుకు పదును పెట్టే క్రీడా అని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) జిల్లా కార్యదర్శి చెరుకు ఫణి రాజ్ తెలిపారు. జిల్లా చెస్ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో పట్టణంలోని బురదగూడెం లో కల లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అండర్-14, అండర్-17 చెస్ టోర్నమెంట్ కు ఆయన మాజీ ఎంపీపీ, చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వజీర్ సుల్తాన్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో అన్ని విభాగాల నుండి సుమారు నూట యాభై నూతనభై మంది చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్జిఎఫ్ కార్యదర్శి మాట్లాడుతూ, చదరంగం క్రీడాకారుల కోసం ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాట్లు చేసిన లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల యాజమాన్యాన్ని, భోజన వసతి కల్పించిన రంగు సురేందర్ గౌడ్ ను, మెమొంటోలు స్పాన్సర్ చేసిన మంచిర్యాల నారాయణ ఆసుపత్రి యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కొంగుల తిరుపతిరెడ్డి, లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల చైర్మన్ దామెర్ల రమా సిద్దయ్య, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, ఎస్జిఎఫ్ మాజీ కార్యదర్శి పరిమిళ, పిడి లు బెల్లం శ్రీనివాస్, నందం శ్రీనివాస్, వరలక్ష్మి, ఇందిర, చీఫ్ ఆర్బిటార్ ఏ కల్పనా, పాఠశాల పిఈటి లు కే కుమార్, విజయ్ కుమార్, ఆర్గనైజర్ ఏ శ్రీనివాస్ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల పిడీ లు, పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే...

### రోగుల పట్ల వైద్యులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి...

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలి..

### ఎమ్మెల్యే సూదర్శన్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు తాగు నీరు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గర్భిణీ మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యులకు ఇబ్బందులు కలిగించకుండా పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. బోధన్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, గర్భిణీ మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా స్త్రీ వైద్య నిపుణులను నియమించనున్నామని, ప్రస్తుతం ఒక వైద్యురాలు అందుబాటులో ఉందని మరో ఇద్దరిని నియమించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తొందరలో ఆసుపత్రి సలహా మండలి కమిటీని నియమించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థులకు త్రాగునీరు, మౌలిక సదుపాయాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే నర్సింగ్ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ విఠల్, ఇంచార్జి సూపరిండెంట్ సుమంత్, ఆర్ఎంఓ సోఫీ, వైద్యులు సందీప్, విగ్నేష్, పిసిసి డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, గుండేటి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సత్కరించిన ఏఎంసి వైస్ చైర్మన్ శంకర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ ఘనంగా సన్మానించారు. బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా గ్రామానికి చెందిన శంకర్ ను బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమిస్తూ సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగజి శంకర్, గడ్డం శ్రీను, ప్రకాష్, అశోక్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మరుగు దొడ్లు లేక విద్యార్థుల ఇబ్బందులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నిధులు మంజూరు విషయంలో జాప్యం మరుగుదొడ్లు నిర్మించలేదు. సుమారు ఈ ప్రాథమిక పాఠశాలలో 80 నుంచి 100 మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. కావున మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ఈ విషయంలో చొరవ చూపి మరుగుదొడ్ల నిర్మాణానికై సంబంధిత అధికారులకు ఆదేశలివ్వలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో మేడి రవి, చిత్త రాములు, ప్రసాద్, మల్కి రవి, జాకారం సంజీవ్, ఆకుల సాయిలు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రసాదాల వేలం పాట..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో మంగళవారం లడ్డు, పులిహెూర ప్రసాదాల అమ్మకానికి వేలంపాట నిర్వహించారు. ఏడాదికి రూ. 1,40,400ల చొప్పున 2సంవత్సరాలకు 2,80,800 రూపాయలకు వేలంపాటలో నిజామాబాద్ నగరానికి చెందిన జి. రమేష్ దక్కించుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో ఐదుగురు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎన్. లక్ష్మణ్, కార్యనిర్వహణ అధికారి శ్రీరామ్ రవీందర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ రాములు, హరికాంత్ చారి, భూమేష్, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-08-2024
6

## ఈ దేశం నాకేమిచ్చిందని అనుకోకుండా,దేశంకోసం ఏం చేస్తున్నాం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయుడు సంతోష్.




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

ఈదేశం నాకేమిచ్చిందని అనుకోకుండా,ఈ పవిత్రభారతదేశం లో జన్మిచినందుకు,దేశంకోసం మనమేంచేస్తున్నామని,ప్రతిఒక విద్యార్థి ఆలోచించాలని,తెలంగాణా రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షులు నాయుడు సంతోష్,ఘర్ ఘర్ అభియోగ్ కార్యక్రమంలోభాగంగా అన్నారు.వి ఆర్ సి కళాశాలనుండి దాస్ నగర్ వరకు,జాతీయగీతం ఆలపిస్తూ వందేమాతారం అంటూ విద్యార్థులతో కలిసి,బీజేపీ నాయకుకు,బీజేవైఎం నాయకులు,ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం సందర్భముగా,భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భముగా నాయుడు సంతోష్ మాట్లాడుతూ, భారతీయులంత ప్రతి ఒకరు వారి వారి ఇండ్లపై నేడు 14 -08 బి2024 రోజు త్రిరంగ్, జాతీయ జెండా ఎగుర వేయాలని అన్నారు.విద్యార్థులు,యువకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఈయనతో పాటు జిల్లా జిల్లాబీజేవైఎం ప్రధాన కార్యదగర్శి మందుల బాలు,బీజేపీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్.మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్,ఆలూర్ మండల బీజేవైఎం అధ్యక్షులు గంగోళ్ళ ప్రళయ్ తేజ్, మాక్లూర్ మండల బీజేవైఎం అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్,మాక్లూర్ మండల బీజేపీ ప్రధాన చింత ప్రవీణ్ రెడ్డి,ఎం.రాజేశ్వర్ కోశాధికారి దేవధత్ రమేష్ నాయక్, పాల్గొన్నారు.

## ఎడపల్లిలో నేడు వృద్ధాప్య వైద్య శిబిరం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వృధ్యాప్యంలో వచ్చే వ్యాధులను గుర్తించేందుకు ఆయుష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయుష్ వైద్యులు డా. వెంకటేష్ తెలిపారు.ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం పక్కన గల ఆరోగ్య ఉపకేంద్ర ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆరోగ్య సమస్యల పట్ల చికిత్స అందించడానికి బుధవారం వృద్ధాప్య వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆయుష్ వైద్యులు డా. వెంకటేష్ తెలిపారు.ఈసందర్భంగా వృద్ధులకు అనారోగ్య సమస్యలైన కంటి,వినికిడి, శ్వాసకోస, షుగరు, బిపి, మూత్ర సంబంధిత వంటి సమస్యలు ఉన్నవారు ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించే క్యాంపులో పాల్గొని చికిత్స చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదవిలత, ఆశవర్కర్లు రాజమణి, అనసూర్య,రమేష్,తదితరులు ఉన్నారు.

## నగరంలో ఉన్న ఎస్ ఎం హెచ్ హాస్టల్స్‌లో ర్యాగింగ్‌ను అరికట్టాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నగరంలో ఉన్న కొన్ని హాస్టల్స్ లో ర్యాగింగ్ ను అరికట్టాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ జిల్లా సంక్షేమ హాస్టల్స్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో ఉన్నటువంటి కొన్ని పోస్ట్ మెట్రిక్ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను పరిచయం,హాబిట్స్ ప్రదర్శన పేరుతో వికృత చేష్టలు చేస్తునట్టు మా దృష్టికి వచ్చిందని,దీనిని సరి చేయాల్సిన బాధ్యత సంబంధిత హాస్టల్ వార్డెన్స్ పైన ఉందని ఆయన అన్నారు.హాస్టల్స్ లో జరిగే వికృత చేష్టలను మార్చకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని,గర్ల్స్ హాస్టల్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని,మౌలిక సదుపాయాలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు దేవిక,లహరి,అక్షయ్,రాకేష్,బిందు,రాజు పాల్గొన్నారు.

## పశువైద్య సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల పశువైద్య సిబ్బంది విధినిర్వహణలో అలసత్వం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 దాటితేకాని పశువైద్యశాలకురారు .మూగజీవాలకు ఏదేని జబ్బు సోకితే పశువులు కలిగిన రైతులు, పొలం పనులకు వెలుదామంటే వాశువైద్య సిబ్బందికోసం ఎదురుచూడవలసి వస్తుంది. సర్పంచుల పదవి కాలం ముగియటముతో మాక్లూర్ పశు వైద్యురాలు ఉమమామ సాహెర్ కొన్ని గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిత్వహిస్తున్నారు. పశు వైద్య డాక్టర్ రెండు బాధ్యతలు చేపట్టడముతో కొంతమొత్తం మాక్లూర్ పశువైద్యాశాలలో సమయం కేటాయించలేకపోతున్నారు.ఐతె ఇక్కడ సిబ్బంది సక్రమంంగా విధులు నిర్వహిస్తలేరని విమర్శలాస్తున్నాయి. మంగళవారం పశువైద్యాశాలకు 12 గంటలకే తాళం వేసి యుంటముతో పశువులు కలిగిన రైతులకు ఇబ్బంది ఏర్పాడ్డది. దీనితో పశు వైద్య డాక్టర్ ని చరవాణిలో సంప్రదించగా మేము మీటింగులు యున్నాము, అక్కడ అటెండర్ యుంటడని తెలియజేయటం శోచనీయం.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక రైతు హక్కులను కాపాడుకుందాం

### ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు "జన జాగరణ"ను జయప్రదం చేయండి

### జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక రైతు హక్కులను కాపాడుకుందాం అని జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 14న రాత్రి 8 గంటలకు సాయి రెడ్డి పెట్రోల్ బంకు వద్ద భగత్ సింగ్ విగ్రహం వద్ద, కాగడాల ప్రదర్శన ఉంటుందన్నారు. జన జాగరణను కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి. ఓమయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు శివ మాట్లాడుతూ.. మోడీ మాట్లాడుతూ ప్రభుత్వం సామాన్యులకు మాటల్లో సంపన్నులకు, కార్పొరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ను ప్రవేశపెట్టిందని అన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వలేదని, అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్దపీట వేసిందని ఆరోపించారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా పటిష్ట పరిచే చర్యలు నిర్దిష్టంగా ప్రకటించలేదని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణల్లో భాగంగానే సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలు కట్టబెట్టే ప్రక్రియను చేపట్టిందని. అందులో భాగంగానే తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును మంచిర్యాల వేలం వేయడానికి సిద్ధపడిందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి లాభం చేకూర్చే ఏ చర్య తీసుకోకుండా మోడీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని అన్నారు. స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించలేదని, అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం పట్టించుకోలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ ఇవ్వలేదని, సుదీర్ఘ రైతు పోరాట ఫలితంగా రద్దు చేసిన రైతు చట్టాలను హామీ మేరకు నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని, గ్రామీణ ఉపాధి హామీని బలోపేతం చేసే రకంగా చర్యలు చేపట్టలేదని, అనేక త్యాగాలు, రక్త తరుపనతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని, వేతనాలకోడు చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి తూట్లు పొడిచిందని ఆరోపించారు. అదేవిధంగా పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందని, సామాజిక భద్రత కోడు వృత్తి సంబంధ రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్లతో పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డ్ లపై గొడ్డలి వేటు వేస్తుందని, తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుందని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి దోపిడికి హద్దే లేకుండా ఉందని, సుమారు 40 కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులకు ఈ లేబర్ కోడ్లతో బానిసత్వంలోకి నెడుతుందని అన్నారు. ప్రభుత్వ స్కీముల్లో కోటి మంది స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకోవడం లేదని, ఇండియన్ లేబర్ కాంగ్రెస్ ( ఐ ఎల్ సి) కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తుకాగితాలకే పరిమితమైనాయని, వారు విమర్శించారు. కార్మిక, రైతు, వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలని, దేశంలో అత్యధిక ధనవంతులకు కార్పొరేట్ వర్గాలకు ఆదాయ సంపదపై టాక్స్ పెంచి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలని, నాలుగు లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ బిల్లును 2002 రద్దు చేయాలని, 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవో లను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకులు వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణికే నేరుగా గనులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.26వేలు కనీస వేతనం అమలుపరచాలని, ప్రతి ఒక్కరికి పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటీ పెన్షన్ ఇవ్వాలని, రోజుకు ఉపాధి కూలీలకు రూ.600ల కూలి ఇవ్వాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంతరంగా కార్మికులకు రూ.7500లు నెలకు జీవన భృతిగా చెల్లించాలని, ఈపీఎఫ్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ తొమ్మిది వేలకు తగ్గకుండా చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు అయ్యర్ పెన్షన్ చెల్లించాలని, అసంఘటిత కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీములు ప్రవేశపెట్టాలని, ధరలకు పెరుగుదలకు అరికట్టాలని, ఆహార వస్తువులు, నిత్యవసర వస్తువులపై జిఎస్టి ఉపసంహరించాలని, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుఖాన్ని గణనీయంగా తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని 14 ముఖ్యమైన నిత్యవసర వస్తువులు చేరిచి దాని పరిధిలోకి విస్తరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వెంకటి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులు సాగర్, జనార్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్ ఎస్ యు ఐ నూతన అధ్యక్షునిగా భానోత్ సాగర్ నాయక్, ఉపాధ్యక్షులుగా చౌదర్పల్లి మహేష్ కుమార్, హరీష్, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్, నవీన్, కార్యదర్శులుగా అలియాస్, బాలాజీ, కార్యవర్గ సభ్యులుగా అపర్ణ, రమ్య, మధు, గోవింద్, రాజేందర్, రాజ్ కుమార్, మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన లా చదువుతున్న సాగర్ నాయక్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ లో పూర్వ అధ్యక్షుడు శ్రీశైలం యూనివర్సిటీకి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షుడు కోమిర శ్రీశైలం మాట్లాడుతూ స్టూడెంట్ ఆర్గనైజేషన్ అనేది విద్యార్థుల ప్రగతికి, యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులందరిని ఘనంగా సన్మానించారు.

## పదేళ్ల బాలున్ని చిత్రహింసలు పెట్టిన దత్తత తల్లితండ్రులు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదేళ్ల బాలున్ని దత్తత తీసుకున్న తల్లి తండ్రులు చిత్ర హింసలకు గురి చేసిన ఘటన బోధన్ పట్టణంలో చోటు చేసుకుంది.పోలీసుల సమాచారం మేరకు బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో పదేళ్ల బాలున్ని దత్తత తీసుకున్న తల్లితండ్రులు ఇంటి పనులు చేయిస్తూ,బాలుడి కాళ్ళు, చేతులపై కొడుతూ,చిత్రహింసలు గురిచేయడంతో భాధ భరించలేక బాలుడు పెద్ద కేకలు వేయడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలున్ని రక్షించి,చెల్డ్ వెల్ఫేర్ అప్పగించారు.చైల్డ్ వెల్ఫేర్ అధికారుల చేపట్టిన విచారణలో బాలున్ని చిత్ర హింసలకు గురి చేసినట్లు తేలితే సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

## మన నాగోల్ మన సుప్రజ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని దంతూరి హాస్పటల్ సౌజన్యంతో మన నాగోల్ మన సుప్రజ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఇందులో భాగంగా జనరల్ ఫిజీషియన్,¬ గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్,ఆర్థోపెడిషన్, సూపర్ స్పెషాలిటీ మొదలగు కన్సల్టేషన్ ఫీజు 600 విలువైన ఫీజును కేవలం 50 రూపాయలు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని సుప్రజ హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ షిగా(దంతూరి హాస్పిటల్) తెలిపారు. నాగోల్ పరిసర ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావాలనే సంకల్పంతో ఈ అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు.నాగోల్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నో సంవత్సరాలుగా సమాజానికి తన వంతుగా సేవ చేయాలని సంకల్పంతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మన్ననలను అందుకుంటున్నారు సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్ షిగా.

## ఈనెల 20 వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అడ్మిషన్లు తీసుకోవచ్చు

### కాలేజీలలో చేర్పించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

### ఇంటర్ అకాడమిక్, అడ్మిషన్ ల పై సమీక్షలో డి ఐ ఈ ఓ రవికుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్‌ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను అకాడమిక్,అడ్మిషన్ల విషయమై సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను ఈ నెల 20వ తేదీ వరకు ఇంకా తీసుకోవచ్చని తెలియజేశారు.10వ తరగతి ఉత్తీర్ణులైన పేద, బడుగు, మైనారిటీ,బలహీనవర్గాలకు చెందిన విద్యార్థి, విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.20వ తేదీ లోగా ప్రతి విద్యార్థి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడంతో పాటు విద్యార్థుల ఫోటో,సంతకాలను కూడా ఆన్ లైన్‌లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని,అవసరమైతే మరిన్ని పాఠ్యపుస్తకాలను ఇంటర్ బోర్డు నుంచి తెప్పించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలలో పచ్చదనం,పరిశుభ్రత,మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం పై ప్రిన్సిపాల్ లు దృష్టి సారించాలని ఆదేశించారు.కళాశాలలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ఏ కళాశాలలో ర్యాగింగ్ జరగకూడదని ఆదేశించారు.విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సారించేలా ప్రిన్సిపాల్ లు కృషి చేయాలని ఆదేశించారు.మత్తు పదార్థాలు, డ్రగ్స్,సెల్ ఫోన్ల వాడకం నిషేధించాలని వాటి పై తదితర సామాజిక మాధ్యమాలపై కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఇందుకోసం కళాశాల కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం నిషేధం,ర్యాగింగ్ నిషేధం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి కళాశాలలో ఈ అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ప్రతి కళాశాలలో మొక్కలు నాటడంతోపాటు వాటి పరిరక్షణ పై దృష్టి సారించాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లాలోని అన్నీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## హెచ్‌ఏల్ యూనియన్ ఎన్నికల్లో హెచ్‌ఏడబ్ల్యు యూనియన్‌కు ఐయన్‌టియుసి యూనియన్ పూర్తి మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఈ నెల 30వ తేదీన హెచ్.ఏ.ల్ పరిశ్రమలో జరబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఏడబ్ల్యు) యూనియన్‌కు ఐ.యన్.టి.యు.సి యూనియన్ మద్దత్తు ప్రకటించింది. నిన్న రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐ.యన్.టి.యు.సి నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్ కు మద్దత్తు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐ.యన్.టి.యు.సి నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గసభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుండి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దత్తు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్‌ఏడభ్యు యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నాము అని హెఫ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐ.యన్.టి.యు.సి) ప్రధానకార్యదర్శి కర్నగారాజు తెలిపారు...

TIMES OF VARTHA (14-08-24)M_times of varha main (13-2).qxd 8/14/2024 6:30 AM Page 7



## ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం స్పోక్ పర్సన్ గా తరిగొప్పుల మహేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం స్పోక్ పర్సన్ గా తరిగొప్పుల మహేందర్ నియమితులయ్యారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తరిగొప్పుల మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తరిగొప్పుల అమర్ పాల్గొన్నారు.

## అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి నగర్ డివిజన్లో యువమోర్చా రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో యువమోర్చా డివిజన్ ప్రెసిడెంట్ అవినాష్ పటేల్ అధ్యక్షతన ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇంచార్జ్ నరసింహ చారి, విజిత్ వర్మ పాపి రెడ్డి నగర్ లోని ఆర్ ఆర్ పబ్లిక్ స్కూల్ ఎస్ వి ఆర్ హై స్కూల్ విద్యార్థులతో వందేమాతర గీతంతో ప్రారంభించి అనంతరం దీనబంధు కాలనీలోని శివాజీ చౌక్ దగ్గర ఉన్న చత్రపతి శివాజీ విగ్రహం వద్ద జాతీయ గీతాన్ని ఆలపించి ముగించడం జరిగింది. ఈ తిరంగా ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ శేర్లింగంపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మణిభూషణ్ , ప్రధాన కార్యదర్శి గంగుల రాజి రెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీలత,కవిత,ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు మురళి కృష్ణ,తులసీదాస్,యువమోర్చా నాయకులు యశ్వంత్, నవీన్, మహేందర్, రమేష్, లోకేష్, దీక్షిత్ తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్ ఆర్ పబ్లిక్ స్కూల్, ఎస్ వి ఆర్ హైస్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు..

## రౌడీ షీటర్ల పై పోలీస్ నిఘా

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లకు తొర్రూర్ సీఐ జగదీష్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ పిల్లల రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేని యూట్యూబ్ చానల్ వారిపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఆర్.ఎన్.ఐ. సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ లేని యూట్యూబ్ చానెల్ నడిపిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ మీర్ నజీర్ అలీ బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, ఏసీపీ శ్రీనివాస్ లకు వినతిపత్రం అందజేశారు. బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కు చెందిన అర్షద్ అనే వ్యక్తి ఆర్.ఎన్.ఐ సర్టిఫికేట్ లేకుండా యూట్యూబ్ చానల్ నడిపిస్తూ జనాలకు మోసపూరితమైన వార్తలు, మీడియా కథనాలు ప్రచారం చేస్తున్నారని, అలాగే అధికార కాంగ్రెస్ పార్టీపై మోసపూరితమైన వీడియోలను ప్రదర్శిస్తున్నాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ వారంలో జరిగిన కౌన్సిలర్ రాధాకృష్ణ ను పోక్సో కేసులో అరెస్టు చేస్తే ఆయనను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా చిత్రికరించి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోటోతో కలిగిన వీడియోను ఈ యూట్యూబ్ చానల్ ద్వారా ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీకి సంబందించిన కౌన్సిలర్ కాదని, ఐనా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్ గా చిత్రీకరించడం జరిగిందని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో

# తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

**స్వాతంత్ర్య పోరాటాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరం**

**నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వాతంత్ర్య పోరాటాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరం అని నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతూ కిరణ్ సూచించారు. మంగళవారం నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్ ను నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతు కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ ఐఏఎస్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ 14వ తేదీ వరకు కొనసాగుతుంది. ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ని నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతూ కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్, జిల్లా అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మున్సిపాలిటీ మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం నేటి యువతకు చాలా అవసరం అన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ప్రేరణ పొంది, దేశ సేవకు తమను తాము తిరిగి అంకితం చేసుకోవాలని యువతను కోరారు. ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల ప్రదర్శనను ఏర్పాటు చేయడంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని అభినందిస్తూ, మన పూర్వీకులు ఈ రోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను ఇది తరువాతి తరానికి నేర్పుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా నేటి యువతకు నాటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, సాగించిన పోరాటాలు తెలుస్తాయని అన్నారు. స్వాత్రంత్ర్య పోరాటం పాల్గొన్న మహనీయులను, స్మరించుకోవడానికి, యోధుల త్యాగాలను యువతకు తెలియజేసేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సంకేత్ కుమార్ మాట్లాడుతూ.. స్వతంత్ర సాధనకుహాయిన పూర్వీకులు చేసిన కృషిని, చేసిన త్యాగాలను స్మరించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనను సందర్శించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మానాయక్ మాట్లాడుతూ.. విదేశీ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు తెలిపే సుమారు 30కి పైగా చిత్రాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పింగళి వెంకయ్య, కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, సురవరం ప్రతాపరెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీహొ స్వాతంత్ర సమరయోధల పాత్రలను తెలిపే విషయాలను, చిత్రాలను ఈ ఎక్సిబిషన్ లో ప్రదర్శించారు. బహుమతులు ప్రధానం :-ప్రముఖ తెలుగు స్వాతంత్ర సమరయోధులు ఫోటో ఎగ్జిబిషన్ పై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఎస్. కె. రసూల్ బీ, ఎన్ వై కే కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, ఆకాశవాణి ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, అధ్యాపకులు, ఎన్ సీసీ క్యాడేట్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి!

**వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్**

**జన వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఉగ్గంపల్లి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం చిన్నగూడూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో జన వికాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొని 200 మందికి బీపీ, షుగర్, టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి కాబట్టి గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధి లక్షణాలు ఏర్పడగానే వెంటనే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని వారి సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ ఇంటి చుట్టూ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డబ్బాలలో, గాబుల్లో నీరు నిల్వ ఉంచకూడదని వాటి వల్ల దోమలు వచ్చే అవకాశం ఉందని దోమల వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు జీవన్ వికాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాధాకుమారి, సహ కోఆర్డినేటర్స్ జుజ్జురి ఉపేంద్ర, డొనికెన ఉపేంద్ర, ఎం ఎల్ హెచ్ పి సుమలత, ఆశా వర్కర్లు కల్పన, అనిత, గ్రూప్ లీడర్లు, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు ప్రగతికి మెట్లు..

**చెట్ల పెంపకం తోనే పర్యావరణ సమతుల్యత..**

**అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులను అభినందించిన పివి ప్రభాకర్ రావు..**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చెట్లు ప్రగతికి మెట్లు, చెట్ల పెంపకం తోనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆసేజ్ వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అంతర్జాతీయ సేవా స్వచ్ఛంద గ్రూపు నేరేడ్మెట్ లోని ట్రీ పార్కు వద్ద చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇష్టానుసారం చెట్లు నరకడం వల్ల ప్రస్తుతం ప్రపంచం గ్లోబల్ వార్మింగ్ ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు చేస్తున్న ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. అసెజ్ దక్షిణ కొరియా విద్యార్థులు ముఖ్యఅతిథిగా వచ్చిన పీవీ ప్రభాకర్ రావు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు లను వారు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు, హైదరాబాద్ పట్టణం అసేజ్ విద్యాలయ విద్యార్థులు, సీ.ఎస్.పి ఇన్స్పెక్టర్, అధికారి సల్మాన్ రాజ జిహెచ్ఎంసి మల్కాజిగిరి అధికారి మహేశ్వర్,జిహెచ్ఎంసి అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్ ,గ్రౌండ్, లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు,గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు,ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు, ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు,ఈ తనిఖీల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066





## రాచకొండ గ్రామంలో గుడుంబా పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు నారాయణపురం పోలీసు ఎస్సై జగన్ ఆధ్వర్యంలో కరంటోత్ అనిత,భర్త శ్రీను,ఇంట్లో సోదాలు చేయగా 6 ఆరు లీటర్ల గుడుంబా దొరికిందని ఎస్ఐ జగన్, తెలిపారు. ఈ గుడుంబా సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్, మాట్లాడుతూ తండాల్లో గ్రామాల్లో గుడుంబా,బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవాలయం ఇంచార్జ్ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలియజేశారు. నేటి నుంచి 20వ రోజులలోపు వరకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-తహసీల్దార్ జె.శ్రీనివాసులు**



టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

గ్రామాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్ జె.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామాన్ని సందర్శించి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను తహసిల్దార్ కు తెలియజేశారు. అంగన్వాడి బిల్డింగ్ గ్రామ పంచాయతీ ఆఫీస్ డ్రైనేజ్ సమస్య వీధిలైట్ల సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజా సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు దొరపెల్లి మధు, రమావత్ లాల్ నాయక్ ,రామకృష్ణ, బండమీది లక్ష్మణ్ ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి...!

**టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండలం కమిటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి వార్తలు సేకరిస్తూ సమాజాన్ని చైతన్యం చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) గూడూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రపు యాకాంబ్రం, భూక్య మంగిలాల్‌లిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్ లో టియుడబ్ల్యూజే(ఐజేయు) తొలి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. వరంగల్ లో జర్నలిస్ట్ యోగి ఆత్మ హత్య చేసుకున్న సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ సర్వీసెస్ ఉద్యోగులకు ప్రకటించిన మాదిరిగానే రూ.50లక్షల జీవిత బీమా స్కీమ్ ను జర్నలిస్టులకు సైతం వర్తింపచేయాలన్నారు. జర్నలిస్టులందరికీ ప్రభుత్వ వెంటనే ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు ఏవి కూడా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ, కోరె పాపయ్య లు మాట్లాడుతూ తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక భూమిక పోషించారు అన్నారు.

జర్నలిస్టులు లేకపోతే తెలంగాణ ఉద్యమం తార స్థాయికి చేరేది కాదన్నారు. గూడూరు ఏజెన్సీ మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకే న్యాయం జరగకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజ (ఐజేయు) మండల ఉపాధ్యక్షులు బోడరాజు, సహాయ కార్యద ర్శులు ఈసం సురేష్, ఎండి యాకూబ్ అలీ, దేసు నరేష్, కార్యవర్గ సభ్యులు భూక్య నరసింహ, సదువాల వీరస్వామి, భీమ గాని యాదగిరి, గంధసిరి రవీందర్, పొన్నం రాకేష్ ,ఎల్లంకి వెంకటేష్, పానుగంటి అజయ్, బానోత్ నరసింహ, నవనీత్ కుమార్, మంతాపురపు యాకయ్య, పెరమండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో దాడులు చారిత్రాత్మకంగా హిందూ మారణ హోమం కంటే తక్కువేమి కాదు

**అక్కడి ఆసుపత్రిలో వైద్యం నిరాకరించడంతో ఒకేరోజు 70 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం**

**మమతా బెనర్జీ, కాంగ్రెస్ నాయకులు హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు**

**బంగ్లాదేశ్‌లో హిందువులపై, దేవాలయ జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





బంగ్లాదేశ్ లో హిందువుల పైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారణకాండకు నిరసనగా ఇందూర్ నగరంలో ఆర్ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు చరిత్రత్మాకంగా హిందూ మారణహోమం కంటే తక్కువ ఏమి కాదని, బంగ్లాదేశ్ లో మానవ హక్కుల సంఘం ఐన్ ఓ సలీస్ కేంద్ర లెక్కల ప్రకారం 2013 నుంచి 2021 వరకు దాదాపు 4వేల దాడులు హిందువులపై జరిగాయాని అన్నారు. 27 జిల్లాలో హిందువుల ఇళ్లపై, వ్యాపారాలపై దాడి చేసి దోచుకున్నారని, హిందూ మహిళలను హత్యాచారాలు చేసి పైశాచికంగా చిత్రహింహాలకు గురి చేసారన్నారన్నారు. హిందువులు తమ మతం వారు కాదని, అక్కడ ఆసుపత్రులలో వైద్యం నిరాకరించినందుకు ఒకే రోజులో 73 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఆలయం పై దాడి చేసి దేవి, దేవతలతో సహా దహనం చేస్తున్న ఇన్ని సంఘటనలు బంగ్లాదేశ్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల పైన అనేక దాడులు జరుగుతున్నా ఈ దేశంలో సెక్యూలర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదుష్టకరం అన్నారు. కేవలం హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకునే మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్ధ రాజకీయాల కోసం బంగ్లాదేశ్ అక్రమ చొరబాట్లకు కారకులై ఈ దేశ విచ్చిన్నన్ని కోరుకుంటున్నారని అన్నారు. మన తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు సి ఏ ఏ, ఎన్ ఆర్ సి కి వ్యతిరేకం అని 370 ఆర్టికల్ మళ్లీ అమలు చేస్తాం అనడం చూస్తేనే ఈ దేశం మీద కాంగ్రెసోళ్ళకీ ఎంత ప్రేమ ఉందో అర్ధం అవుతుందని అన్నారు. జమైతే ఇస్లామిక్ ఓ నిషేధిత సంస్థ వికారాబాద్ లో జరిగిన కార్యకలాపాలకు దాదాపు మూడు కోట్లు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. చైనా, పాకిస్తాన్ కు తొత్తులుగా మారి ఈ దేశాన్ని విచ్చిన్నం చేస్తాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను తీవ్రంగా ఖండించారు. హిందువులు అంత ఏకం కాకపోతే, హిందువులలో చైతన్యం రాకపోతే మన భారతదేశం కూడా మరో బంగ్లాదేశ్ గా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరులను యాది చేసుకుందాం.. వారి ఆశయాలను కొనసాగిద్దాం..!







**కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

అమరులను యాది చేసుకుందాం.. వారి ఆశయాలను కొనసాగిద్దాం అని మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఎన్నారం గ్రామంలో మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు గాదె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అమరుల యాదిలో గీతన్న చైతన్య యాత్ర కార్యక్రమాన్నికి హాజరై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని గీత కార్మికులందరికి సేఫ్టీమోకులు అందించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి తో ప్రారంభమైన చైతన్య యాత్ర 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలతో ముగిస్తుందని అన్నారు. ఈనెల 18వ తారీఖున జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని కొత్త బస్టాండ్ నుండి సర్వాయి పాపన్న సెంటర్ (కొరివి గేట్) వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెన్నారం గ్రామ గౌడ కుల పెద్దలు బోయినపల్లి మల్లయ్య,, బిక్షం, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న, సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, రేసు శ్రీను, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు నాటి సతీష్, గ్రామ గీత కార్మికులు పాల్గొన్నారు.

## కొల్లూరు రేవంత్ మృతిపై క్షుణ్ణంగా విచారించి దోషులను కఠినంగా శిక్షించాలి

**టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఇంచార్జి (చాడ మరియా సురేఖ)**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రేవంత్ కుమార్ (28) మృతిపై క్షుణ్ణంగా విచారించి, దోషులను కఠినంగా శిక్షించాలని టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఇంచార్జి (చాడ మరియా సురేఖ) రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మృతుని కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ జూన్ 8వ తేదీన ఉదయం 2:20 గంటలకు రోడ్ యాక్సిడెంట్ జరిగిందని, అదే రోజు ఉదయం 4 గంటల ప్రాంతంలో తన తండ్రికి ఫోన్ చేసి చెప్పడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, రేవంత్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను ఎవరిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎస్.కాంతయ్య కానిస్టేబుల్ విశాల్ కేసును తప్పుదోవ పట్టించారని, దోషులను కాపాడే విధానాన్ని అవలంబించారని, యాక్సిడెంట్ జరిగిన బైకును పోలీస్ స్టేషన్కు తీసుకురాకపోవడం, కనీసం బైకు అతని పూర్తి అడ్రస్ తెలుపకుండ, ఆ మోటర్ సైకిల్ కు అన్ని రకాల పత్రాలు ఉన్నాయా? లేవా? అనేవి మృతుని తండ్రికి తెలియకుండా (బదిలీ అయ్యే వరకు) విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎందుకో అర్థం కావడం లేదని వారు అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రి వారు బాలానగర్ పోలీసు స్టేషన్ వారికి యాక్సిడెంట్ జరిగిన విషయాన్ని తెలియపర్చినను ఆరు రోజుల వరకు కనీసం అటు కన్నెత్తి చూడలేదని, అలాగే రేవంత్ నిమ్స్ ఆసుపత్రిలో 24న ఉదయం 6:42 గంటలకు చనిపోతే, ఎదిగిన కొడుకు చనిపోయాడని పుట్టడు దుఃఖంలో ఉన్న తండ్రి సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఏడు గంటల 40 నిమిషాలకు చనిపోయిన తెలియపరిస్తే, 11 గంటలకు కేవలం హొంగార్డును పంపించి ఎస్ఐ చేతులు దులుపుకున్నాడు అని, అది కూడా మృతుని బంధువు పోలీస్ స్టేషన్కు వచ్చి నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారని తెలిపారు. పంచనామా రాయడానికి గాంధీ ఆసుపత్రికి రెండున్నర గంటల తర్వాత వెల్లారంటే ఎస్సై తన విధుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందని తెలిపారు. కానిస్టేబుల్ బయటి వ్యక్తుల సిసి ఫుటేజ్ లలో చూపిస్తూ మీ కుమారుడే అని తప్పుదోవ పట్టించాడని, వీరిపై విచారణ జరిపించి, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రేవంత్ కుమార్ మృతిని తన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక పోతున్నారని, ప్రక్క గ్రామానికి చెందిన వ్యక్తి మనవాడేనని నమ్మి పంపిస్తే, ఏడు సంవత్సరాల తర్వాత వారి కుమారుడు శవమై వచ్చాడని, బాలానగర్ ఇన్స్పెక్టర్ నిష్పక్షపాతంగా విచారించి దోషులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడు రేవంత్ కుమార్ జూన్ 8న యాక్సిడెంట్ కంటే ముందు ఉదయం 1:25 తన మిత్రునికి ఫోన్ చేశారంటే? అదే సమయంలో ఏదో జరిగిందని అర్థమవుతుందని, అర్థరాత్రి రెండున్నర గంటలకు యాక్సిడెంట్ జరిగిందని అంబులెన్స్ కు ఫోన్ చేసినట్టు చూపారని, ఈ మధ్యకాలంలో ఏం జరిగిందో సమగ్ర విచారణ జరిపి, సైబరాబాద్ కమిషనర్ వాస్తవలను బయటికి చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేశారు. రేవంత్ మృతి చెంది రెండు నెలలు కావస్తుందని, ఇప్పటికైనా మృతుని కుటుంబానికి సరియైన న్యాయం జరిగేలా చూడాలని, లేనిచో తెలుగుదేశం పార్టీ తరపున మృతుడు కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటూ, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని చాడ మరియా సురేఖ హెచ్చరించారు.

## రీడిజైన్లతో తడిసి మోపెడు

(మొదటి పేజీ తరువాయి)..

ంవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మోటార్లు బీఆర్ఎస్ హయాంలోనే బిగించారని విమర్శించారు. కమీషన్ ఎక్కువ వస్తుంది కాబట్టే ముందు మోటార్లు పెట్టారన్నారు. కానీ కనీసం డ్రైరన్ కూడా చేపట్టలేదని చెప్పారు. గత మూడు ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్‌కు ఇచ్చింది ఒక్కటే సీటు.. ఇక భవిష్యత్‌లో బిగ్ జీరో నేనని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ఆ ఒక్క సీటు కూడా నా బొమ్మ పెట్టుకుని నా శిష్యుడే గెలిచాడని చెప్పారు. బీఆర్ఎస్ మాదిరిగా గత ప్రభుత్వం చేసిన పనులను తమ ప్రభుత్వం చేసినట్టుగా చెప్పడం లేదన్నారు. ఖమ్మం పౌరుషం ఏంటో నీ మామను అడుగు హరీశ్‌రావు అని వ్యాఖ్యానించారు. ఖమ్మం ప్రజలను ఎంత తక్కువ గోకితే ఆయనకు అంత మంచిదని అన్నారు.

## కలను సాకారం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)..

ఉన్నవారికోసం ప్రత్యేకంగా సర్వే నిర్వహించి వారికి కూడా ఇళ్లను మంజూరు చేస్తామని వివరించారు.

**పేదలకు అన్యాయం చేసిన కేసీఆర్..**

దేశంలోని అనేక రాష్ట్రాలు తమకు ఇళ్లు కావాలని కేంద్ర ప్రభుత్వానికి జాబితాను అందించాయని కిషన్‌రెడ్డి తెలిపారు. కానీ, తెలంగాణలో సొంతింటి అవసరం ఉన్న పేద కుటుంబాలు లక్షలాదిగా ఉన్నప్పటికీ.. 2018 సర్వేలో గత ప్రభుత్వం భాగం కాలేదని పేర్కొన్నారు. దాంతో ఇళ్ల కోసం ఎటువంటి జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపలేదన్నారు. “2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలకు ఆశ చూపించి మభ్యపెట్టిందితప్ప.. ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయలేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సాయం అందకుండా అన్యాయం చేసింది” అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన ప్రతిపాదనలు వస్తే ఇళ్లను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని వారు చెప్పినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల కోసం నిర్వహించనున్న సర్వేలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
14-08-2024


# సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు శూన్యం

**కొట్టొచ్చినట్టు కనబడుతున్న పారిశుద్ధ్య లోపం..**

**ప్రజలు విష జ్వరాల బారిన పడిన కూడా మొద్దు నిద్ర వీడని అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




తూతూ మంత్రంగా అధికారుల చర్యలు మండలంలోని పలు గ్రామాలలో వర్షాకాల నేపథ్యంలో పారిశుధ్యంపై అధికారులు తీసుకోవాల్సిన చర్యలు తూతూ మంత్రంగా కొనసాగిస్తూ పబ్బం గడుపుతున్నారే తప్ప,వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి గ్రామాలలో పారిశుధ్య లోపంతో ప్రజలు విష జ్వరాల బారిన పడినా కూడా అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదు,మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపంతో గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు వారి వారి విధులను సక్రమంగా నిర్వహించకపోవడం వలన ఈరోజు పరిస్థితి దారుణంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది గ్రామాలలో తూతూ మంత్రంగా వచ్చి ఫోటోలు దిగి తమ పై అధికారులకు గ్రామంలో తిరుగుతున్నట్లుగా చెప్తున్నారు తప్ప గ్రామంలో విష జ్వరాల బారిన పడ్డ గ్రామ ప్రజల గురించి పట్టించుకోవడంలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో అది చేస్తున్నాము ఇది చేస్తున్నాము అంటూ ఆర్భాటాలు తప్ప గ్రామాలలో పర్యటించి విష జ్వరాల దేనివల్ల వస్తున్నాయని బ్లడ్ శాంపిల్స్ చేసిన దాఖలాలు లేవు,మీటింగులకు సై సై గ్రామాలలో పారిశుద్ధ్యనికి నైన్ నైన్ అదేమిటని అడిగితే నిధులు లేవని దాటవేతా,గ్రామపంచాయతీలో కార్యదర్శులు కూడా సమయపాలన పాటించకుండా వస్తున్నారు వెళ్తున్నారు తప్ప గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఆఫీసులో మీటింగ్ ఉందని చెప్పి తమ సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా గ్రామాల్లో ప్రభుత్వ వైద్యాధికారులు పర్యటించి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

# దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం




టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు అన్నారు. 4 తెలంగాణ ఎన్ సిసి వరంగల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ సజల్ కుండు ఆదేశాల మేరకు ఎన్ సిసి ఆఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పాత మున్సిపాలిటీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమణారావు మాట్లాడుతూ..... దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అని, వందలాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా ఈ రోజు దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్‌ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు జండా ప్రాముఖ్యతను, స్వతంత్ర సమరయోధుల బలిదానాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు బోనకల్ రైతు వేదిక నందు మధ్యాహ్నం రెండు గంటలకు తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరుగుతుందని గ్రామాలలో ఉన్న గ్రామీణ వైద్యులకు ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని మండల ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం

**-ఎంఈఓ బాలు నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని మండల ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సూర్యాపేట సుధాకర్ పివిసి ఇండస్ట్రీస్ సహకారంతో చైర్మన్ మీలామహదేవ్ చేతుల మీదుగా విద్యార్థులకు రూ. 40,000 విలువ గల గ్రీన్ బోర్డులు,బెంచీలు, బీరువాలు,ఐరన్ రాక్స్ ను ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయలక్ష్మికి మండల విద్యాధికారి బాలు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త, విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్,విసి ఇండస్ట్రీస్ సీనియర్ అకౌంట్స్ మేనేజర్ ఆమంచి అచ్యుత శర్మ,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు

**ఐనవోలు రెవెన్యూ, పోలీసు అధికారుల సంయుక్త దాడులు**

**హిటాచి, టిప్పర్ లారీ స్వాదీనం.. కేసులు నమోదు**

**ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్**



టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్ర శివారులోని సబ్ స్టేషన్ ప్రాంతంలో గల ప్రభుత్వ భూమి (లింగయ్యకుంట)లో ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరిపి, మొరంను తరలిస్తుండగా, మంగళవారం మండల రెవెన్యూ, పోలీసు అధికారు లు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అక్రమ తవ్వకాలు జరుపుతున్న ఒక హిటాచి, అక్రమ రవాణా చేస్తున్న ఒక టిప్పర్ లారీ, తవ్వకాలు జరిపి డంపింగ్ చేసిన 50 లారీ ట్రిప్పుల మొరంను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై పి.శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిపినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్, హెచ్చరించారు. ఈ దాడులలో రెవెన్యూ అధికారి రాణి, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# చింతలపల్లి సొసైటీలో అవకతవకలు

**రుణమాఫీ కాక అన్నదాతల అవస్థలు**

**సొసైటీ నిర్వాహకులపై, అధికారులపై రైతుల ఆగ్రహం**

**ప్రభుత్వం రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు**





టైమ్స్ఆఫ్ వార్త-సంగెం:

తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీతో రైతులు ఆనందోత్సాహాల నడుమ సంబరాలు చేసుకుంటున్న సమయంలో ఓ ఊరిలో మాత్రం అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. అంతట రుణ మాఫీ జరిగిన గాని, ఆ గ్రామంలో రుణమాఫీ అందని ద్రాక్షగానే తయారైంది. వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకుల నిర్వాకంతో రుణమాఫీ కాకుండా పోయిందని అన్నదాతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఆ సంఘంలో ఫోర్జరీ సంతకాల పేరుతో సొసైటీలో ఉన్న నిధులను దారిమళ్లిస్తూ, రైతులను నిండా ముంచుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీ కావాల్సిన కోట్ల రూపాయల ధనం సొసైటీ నిర్వాహకులు, బ్యాంకర్ల నిర్వాకం వల్ల రుణమాఫీ కాక తమకు అన్యాయం జరిగిందని ఆందోళన బాట పట్టిన సంఘటన చింతలపల్లి గ్రామ సొసైటీలో జరిగింది. బాధిత రైతులు తెలిపిన కథనం ప్రకారం.... వరంగల్ జిల్లా సంగెం మండలంలోని చింతలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం సొసైటీలోని చింతలపల్లి, మొండ్రాయి, పల్లారుగూడ, కృష్ణానగర్, కుంటపల్లి గ్రామాలకు చెందిన 644 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. అయితే ఇక్కడి సొసైటీ నిర్వాహకుల నిర్వాకంతో సభ్యులుగా ఉన్న 644 మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయకపోవడంతో పాటు సొసైటీ నిర్వహణ గాడి తప్పడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించాల్సిన చింతలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సొసైటీలో 644 మంది రైతులు ఉన్నారు. రైతులు తీసుకున్న మూడున్నర కోట్ల రుణాలు రెన్యువల్ చేయకపోవడంతో రుణమాఫీ వర్తించలేదు. పైగా రైతులు చెల్లించిన రుణాలు, ముగ్గురు సిబ్బందికి చెల్లించాల్సిన వేతనాలు ఫోర్జరీ చేసి, సీఈఓ సొంతానికి వాడుకున్నాడని రైతులు ఆగ్రహం చేశారు. సొసైటీలో అక్రమాలకు తోడు రైతులకు కావలసిన రుణమాఫీ లోను అధికారులు అలసత్వం వహించి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయంపై బ్యాంకు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ ఎంత తిరిగినా లాభం లేకుండా పోయిందని, ఇకపై ప్రభుత్వం స్పందించి, రుణమాఫీ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సంధ్యారాజుకు అరుదైన గౌరవం

ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణి, తెలుగు నటి సంధ్యారాజుకు అరుదైన గౌరవం దక్కింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఆహ్వానం అందింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో నిర్వహించే 'ఎట్ హెూమ్ రిసెప్షన్' సెలబ్రేషన్స్‌కి ఆహ్వానిస్తూ లేఖ అందింది. తన తొలి చిత్రం 'నాట్యం'తో రెండు జాతీయ పురస్కారాలను దక్కించుకున్న ఘనత సంధ్యారాజుకు సొంతం. తమిళనాడుకి చెందిన వ్యాపారవేత్త, రామ్‌కో గ్రూప్ ఆఫ్ ఇండిస్ట్రీస్ ఛైర్మన్ పి.ఆర్.వెంకట్రామరాజా పుత్రిక సంధ్యారాజు. హైదరాబాద్‌లో నిశృంఖల డ్యాన్స్ అకాడమీ, నిశృంఖల ఫిల్మ్ ఫౌండర్‌గా అనేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. తన నృత్య కళతో ప్రపంచ యవనికపై అసమానమైన ప్రతిభాపాటవాలను ప్రదర్శిస్తున్నారు సంధ్యారాజు. ఇక 'ఎట్ హెూమ్ రిసెప్షన్'ని ఈనెల 15న సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహిస్తారు.

# ఏసీబీ వలలో అదనపు కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)..



వినయంగా వ్యవహరిస్తూ అప్పట్లో జాయింట్ కలెక్టర్ వద్ద ఉన్న రెవెన్యూ అప్పీల్ కేసులలో కూడా తన వాక్ చాతుర్యా, వినమ్రత భావాన్ని ప్రదర్శిస్తూ తను అనుకున్నది సాధించుకునే వాడని అందుకు నిదర్శనం ఒక జాయింట్ కలెక్టర్ ఉన్న హాయంలో అనేక వివాదాస్పద కేసులను లక్షలాది రూపాయలు తీసుకొని డిస్ స్పోస్ చేసిన విషయం కక్షిదార్లకు తెలిసిందే.. తన డివిజన్ పరిధిలోని తహసిల్దార్ లందరూ భూపాల్ రెడ్డి వ్యతిరేకంగా ఏ ఒక్కరూ విహరించే వారు కాదని అప్పట్లో ప్రతి ఒక్కరు చెప్పుకునేవారు. లక్షలాది రూపాయల డబ్బులు తీసుకొని కూడా వాది.. ప్రతివాదులు మచ్చ ఎటువంటి అపోహలకు తావివ్వకుండా కేసులను తహసిల్దార్ పంపి నివేదిక తెప్పించుకునే పేరుతో సంవత్సరాలు గడిపే వాళ్ళని అప్పట్లో ప్రతి ఒక్కరు ఆరోపించేవారు. రాజకీయ నాయకులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూనే ఏకేసైనప్పటికీ తనకు నచ్చిన సిబ్బందితోనే రాయించుకుని ఫైల్ ను ఇంటికి తీసుకెళ్ళి లావాదేవీలు కుదిరితేనే మళ్లీ ఫైల్ కార్యాలయం చేయలేదని కక్షిదారులు ఆరోపించేవారు. అంతేగాక అతను తాసిల్దార్ గా ఉన్నప్పటికీ, ఆడియోగా విధులు నిర్వహించినప్పటికీ తనకు నచ్చిన కొంతమంది సిబ్బంది గత మూడు దశాబ్దాలుగా కార్యాలయా లు మారుస్తూ విధులు నిర్వహిస్తున్నారు తప్ప వేరే జిల్లాకు పోయి విధులు నిర్వహించిన దాఖలాలు లేని లేవు. అంతేగాక ఇతని హయాంలోనే నేషనల్ హైవే రోడ్డు విస్తరణ ల్యాండ్ అక్విజేషన్ పనులు, బస్వాపురం బ్యారేజ్ భూ సేకరణ పనులు రావడంతో సహజ సిద్ధంగా లౌకికంగా, మృదువుగా మాట్లాడే ఎఫ్బి భూపాల్ రెడ్డి, చేతులలో మాత్రం చాణిక్య రాజనీతిని ప్రదర్శించేవాడని బాహాటంగా నాయకులు కచ్చిదారులు ఆరోపించే వారు. అతని వాక్ చాతుర్యాన్ని ఫిదా అయిన ఎందరో రియాల్టర్లు తన నివాసానికి వెళ్లి బేరమాడుకొని వచ్చేవారని పలువురు చర్చించేవారు. అంతేగాక ప్రజలకు సేవ చేసే దానికన్నా భూపాల్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు, భూస్వాములకు వారు కోరుకునే విధంగా సహాయ సహకారాలు అందించే వారిని ఆరోపణలు. వ్యవసాయ భూములు వ్యవసాయఏతర భూములుగా మార్చేందుకు వచ్చిన బడా రియల్టర్లతో ముందస్తుగా తను ఆ సెక్షన్ నిర్వహించే ఉద్యోగి తో సంప్రదించిన అనంతరం నాలా ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేవారిని ప్రజల ఆరోపిస్తున్నారు. అతని హాయంలో వ్యవసాయ యోగ్యమైన వందలాది ఎకరాల భూములకు వ్యవసాయ ఇతర భూములుగా మార్చి దుర్వీకరణపత్రాలు రియాల్టర్లకు జారీ చేసి కోట్లాది రూపాయలను సంపాదించాడన్న ఆరోపణలు కోక కోలాలు. బస్వాపురం ప్రాజెక్ట్ ల్యాండ్ అక్విజేషన్ లో ఏసీబీ అధికారులు విచారణ జరిపితే చోటు చేసుకున్న కోట్లాది రూపాయల అవకతవకలు వెలుగు చూస్తాయని సామాజికవేత్తలు, స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించే నాయకులు ఆరోపిస్తున్నారు. పోయిన జిల్లా కలెక్టర్ వద్ద భుపాల్ రెడ్డి పై ఎవరైనా అవినీతి ఆరోపణలు చేస్తే, అతను ఎంత నిజాయితీపరుడో మీకు తెలియదని దబాయించి పంపిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని ప్రజలు ఇప్పుడు చర్చించుకుంటున్నారు. అంతేగాక అతను రెవెన్యూ శాఖలో నియమితులైన నాటి నుండి ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న నాటి వరకు సుమారు అతను 1000 కోట్ల వరకు సంపాదన సంపాదించి ఉండవచ్చునని యాదాద్రి భువనగిరి డివిజన్ వాసులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. సుదీర్ఘకాలంగా అతనితో కోట్లాది రూపాయల లావాదేవీలు నిర్వహించిన వారు మాట్లాడుతూ భూపాల్ రెడ్డి అంత సులువుగా ఏసిబి అధికారులకు ట్రాప్ కాడు కాదు మరి పదవి విరమణకు కొన్ని నెలలు ఉన్న సమయాన ఎలా ఏసిబి అధికారులకు ఎలా ట్రాప్ అయ్యాడా అని న్యాయవాదులు, రాజకీయ నాయకులు, ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా ఏసీబీ అధికారులు తీగలాగితే డొంక లాగే విధంగా భూపాల్ రెడ్డి నాలుగు దశాబ్దాల నెట్వర్కను గుర్తించి విచారణ జరిపితే కోట్లాది రూపాయల విలువ చేసే సొమ్ము, భూములు, ప్లాట్లు, వెంచర్లలో అతని భాగస్వామ్యం, భూముల బినామీ కొనుగోలుదారుల వివరాలు వెలుగు చూస్తాయని సామాజికవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వు జారీ చేసిన జడ్జిమెంట్ లకు వక్ర భాష్యం చెప్తూ తహిల్దారుల నుండి రిపోర్టర్ లను తెప్పించుకుంతున్నాని పలుకేసులలో కోట్లాది రూపాయలు తీసుకొని హైకోర్టు త్వరలో అమలు చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేసి తీరా తను బదిలీపై వెళ్తూ వెళ్తూ స్థానంలో వచ్చే అధికారి చర్యలు తీసుకోవాలని రాసి వెళ్లిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని కక్షిధారులు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా ప్రభుత్వ నెలకు లక్షలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ ప్రజల నుండి లంచాలను భుజించే అధికారులకు, న్యాయమే గెలుస్తుంది అన్న వాదన ప్రభుత్వ ఉద్యోగులలో ఎసిబి అధికారులు తీసుకెళ్లాలని సామాజికవేత్తలు కోరుతున్నారు.అంతేగాక తను భువనగిరి ఆర్డీవో విధులు నిర్వహిస్తున్న తరుణాన ఒక పైరవీకారుతో తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాటంలో చనిపోయిన అనంతరం ఐదు దశాబ్దాలు అనంతరం తన తండ్రి ఫ్రీడమ్ ఫైటర్అని, తన తల్లికి స్వయంసేవక్ సమ్మాన్ పథకం 1984 అనుసరించి కేంద్ర ప్రభుత్వం తో పెన్షన్ మంజూరు చేసుకోవడంతో భూపాల్ రెడ్డి తల్లి ప్రతినెల 34 వేల రూపాయల పెన్షన్ పొందుతుంది. అంతేగాక ఫ్రీడమ్ ఫైటర్ల కు ఇస్తున్న సౌకర్యాలు అన్నిటిని అనుభవించేవాడని పలువురు ఆరోపిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066